

ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## స్టేట్ విజన్

STATE VISION

బుధవారం 2-10-2024 పేజీలు : 12


## 5 కేజీలఎండుగంజాయిపట్టివేత



9లో...

నేలకొండపల్లి అక్టోబర్1(విజన్ ఆంధ్ర) ప్రతినిధి : ఖమ్మం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ జి.జనార్ధనరెడ్డి ఆదేశాల మేరకు జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి జి.నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఓ వ్యక్తి నుండి 5 కేజీల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ అధికారులు

# ముంపు గ్రామ ప్రజలకు అండగా ఉంటా

- ఏ ఒక్కరి ప్రజల ప్రాణం పోయిన మీదే బాధ్యత
- వేల కోట్లు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాలకు వాడారు
- బ్లాక్ మెల్ రాజకీయాలకు పాల్పడి డబ్బులు వసూలు
- విజయవాడ లాగా హైదరాబాద్ కావొద్దని ముందు జాగ్రత్త
- హరీష్ రావుకు 70 ఎకరాల ఫార్మ్ హౌస్ ఎక్కడిది
- రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి మొత్తం దోచుకున్నారు
- కేసీఆర్, హరీశ్, కేటీఆర్ దమ్ముంటే మీ డబ్బులు సరెండర్ చేయండి
- నేను నా ఆస్తులు మొత్తం సరెండర్ చేస్తా
- కాంగ్రెస్ నాయకుడు మైనంపల్లి హన్మంతరావు



6లో...

గజ్వేల్, 01 అక్టోబర్ 2024 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో మల్లన్నసాగర్ భూ నిర్వాసితుల కాలనీలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి తో కలిసి కాంగ్రెస్ నాయకుడు మైనంపల్లి హన్మంతరావు పర్యటించి భూ నిర్వాసితుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మైనంపల్లి మీడియాతో మాట్లాడుతూ హరీష్ రావు, కేటీఆర్ కు గజ్వేల్ నుండి హెచ్చరిస్తున్నా హైడ్రా పనులలో ప్రజలను రెచ్చగొడుతున్నారని, ఏ ఒక్కరి ప్రజల ప్రాణం పోయిన మీరే బాధ్యత వహించాలని, ఏ ఒక్కరి ప్రాణం పోయినా సహించేది లేదని అన్నారు.

## ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం వివరాలు పక్కాగా సేకరించాలి

- ◆ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు పరిష్కరించాలి
- ◆రెండు పడక గదులు పంపిణీ చేయాలి
- ◆కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి
- ◆వీడియో కాన్ఫరెన్స్లో రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- ◆హాజరైన కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

7లో...

## ఆదివాసీ సంస్కృతి సంప్రదాయం రేలా పాటను కాపాడుకుందాం

- ఝురి రాయ్ సెంటర్ సభ్యులు మెస్రం శేఖర్ టీచర్

## పెన్షన్ పెంపుపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలి

అక్టోబర్ 25-27తేదీల్లో ఎన్ పి ఆర్ డి రాష్ట్ర 4వ మహాసభలు

లొ33 జిల్లాల నుండి 450 మంది ప్రతినిధులు హాజరు.

.....రాష్ట్ర అధ్యక్షులు కె వెంకట్

ప్రధాన కార్యదర్శి ఎం. అడివయ్య

4లో...

## గ్రామీణ ప్రాంతాలలో తాగునీటి సమస్య లేకుండా చూడాలి

ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

9లో...




## పెన్షన్ పెంపుపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలి

అక్టోబర్ 25-27తేదీల్లో ఎన్ పి ఆర్ డి రాష్ట్ర 4వ మహాసభలు

33 జిల్లాల నుండి 450 మంది ప్రతినిధులు హాజరు.

.....రాష్ట్ర అధ్యక్షులు కె వెంకట్

ప్రధాన కార్యదర్శి ఎం. అడివయ్య


4లో...

## బిజెపి మతోన్మాద విధానాలు దేశానికి ప్రమాదకరం

సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

3లో...

## పదవుల కోసం తప్ప అభివృద్ధి పనులపై దృష్టి లేదు

- ▸బిఆర్ఎస్, కాంగ్రెస్ లకు గజ్వేల్ అభివృద్ధి పై చిత్తశుద్ధి లేదు
- ▸అభివృద్ధిపై దృష్టి పెట్టి ఆగిన పనులను వెంటనే పూర్తి చేయాలి
- ▸బిజెపి గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్ యాదవ్

11లో...

## ఉచిత కుట్టు మిషన్ శిక్షణతో మహిళలకు స్వయం ఉపాధి లభిస్తుంది

- ▸కుట్టు శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి
- ▸శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు ప్రధానం చేసిన 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్

2లో...

## ప్రతి ఒక్కరూ వయె వృద్ధులను గౌరవించాలి..

- ▸వయోవృద్ధులకు జిల్లా కేంద్రంలో సంక్షేమ భవన నిర్మాణం..
- ▸జనరల్ హాస్పిటల్ నందు వయోవృద్ధుల కొరకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు..
- ▸జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్



5లో...



## ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు

ఇచ్చోడ (నేరడిగొండ) అక్టోబర్ 01 (విజన్ ఆంధ్ర) : నేరడిగోండ మండలంలోని వడ్డూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ముందస్తు బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. బతుకమ్మ పండుగ పురస్కరించుకొని పాఠశాల ఉపాధ్యాయుడు గంగాధర్ ఆధ్వర్యంలో అధ్యాపకులు, విద్యార్థులు మంగళవారం బతుకమ్మలను తయారు చేశారు. అనంతరం వాటిని పాఠశాల ఆవరణలో ఒకచోట పేర్చి బతుకమ్మ పాటలకు ఆడి పాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వత్తిడిలేని వాతావరణంలో విద్యను అందించాలి

### మండల విద్యాధికారి డి. రాములు



అలంపూర్ అక్టోబర్ 01 (విజన్ ఆంధ్ర) : విద్యార్థులకు వత్తిడిలేని విద్యను అందించాలని, ఈ విషయంలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించాలని మంగళవారం మండల విద్యాధికారి డి.రాములు తెలిపారు. ఈ సందర్భంగా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు ఎమ్ఈఓ కార్యాలయంలో మంగళవారం మీటింగ్ ఏర్పాటు చేసి కొన్ని సూచనలు చేశారు. రెండవ శనివారము, ఆదివారము, పబ్లిక్ హాలిడేస్ లలో దసరా, సంక్రాంతి సెలవులలో ప్రైవేటు పాఠశాలలు ఎటువంటి తరగతులు నిర్వహించరాదని డిక్లరేషన్ ఇవ్వాలన్నారు. కాదని తరగతులు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. విద్యార్థులకు తరగతి గదులు గాలి, వెలుతురు ధారాళంగా ఉండేటట్లు తరగతి గదులు ఉండాలన్నారు. తరగతి గదులలో ఫ్యాన్లు, లైట్లు విద్యార్థులకు డెస్కులు ఉండాలన్నారు. విద్యార్థులకు విశాలమైన క్రీడాస్థలం, క్రీడా వస్తువులు ఉండాలన్నారు. బస్సులు మంచి కండిషన్ లో ఉండి సంబంధిత అధికారి చే సర్టిఫికెట్ పొంది ఉండాలన్నారు. బస్సు డ్రైవర్లు హెవీ వెహికల్ లైసెన్సు పొంది సత్ప్రవర్తన కలిగి ఉన్న వారై ఉండాలన్నారు. అర్హత ఉన్న టీచర్లను అంటే టిటిసి కానీ బీఈడీ కానీ పూర్తిచేసిన వారిని తీసుకోవాలని యాజమాన్యాలకు తెలిపారు.

## శాంతినగర్ ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ సంబరాలు



అలంపూర్ అక్టోబర్ 01 (విజన్ ఆంధ్ర)వడ్డేపల్లి: బతుకమ్మ సంబరాలను వడ్డేపల్లి మున్సిపాలిటీలో గల శాంతినగర్ లోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. పాఠశాలలకు దసరా సెలవుల ముందు రోజైనా మంగళవారము విద్యార్థినీలు తీరొక్క పూలతో బతుకమ్మలను తయారుచేసుకుని అలంకరించుకొచ్చారు. సంప్రదాయం ప్రకారం బతుకమ్మలకు పూజలు నిర్వహించి, బతుకమ్మ ల చుట్టూ వివిధ రకాల బతుకమ్మ పాటలతో సాంప్రదాయ నృత్యాలతో ఆడి, పాడారు. చిన్నారుల వస్త్ర వేషధారణ అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరము బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వెంకట నరసమ్మ, ఉపాధ్యాయులు విజయలక్ష్మి, రమ్య, శ్రీలత, సునీత పాల్గొన్నారు.

## ఉచిత కుట్టు మిషన్ శిక్షణతో మహిళలకు స్వయం ఉపాధి లభిస్తుంది

▶కుట్టు శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

▶శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు ప్రధానం చేసిన 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్

సూర్యాపేట అక్టోబర్ 01:(విజన్ ఆంధ్ర) కుట్టు మిషన్ శిక్షణతో మహిళలు స్వయం ఉపాధి పొందవచ్చని 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని,లయన్స్ క్లబ్ రీజినల్ చైర్ పర్సన్ గండూరి కృపాకర్, లయన్స్ క్లబ్ ఆఫ్ స్ఫూర్తి చార్టర్ ప్రెసిడెంట్ ఇరిగి కోటేశ్వరి,పాస్ట్ ప్రెసిడెంట్ బీరవోలు హైమావతి అన్నారు. కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్, లయన్స్ క్లబ్ ఆఫ్ స్ఫూర్తి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక విద్యానగర్ గండూరి జానకమ్మ వాటర్ ప్లాంట్ నందు నిర్వహించిన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రంలో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు కుట్టు శిక్షణ సర్టిఫికెట్లు అందజేసి మాట్లాడారు.కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్, లయన్స్ క్లబ్ ఆఫ్  సూర్యాపేట స్ఫూర్తి, ఆధ్వర్యంలో మొత్తం మూడు విడుతలుగా నిర్వహించిన ఈ శిక్షణలో 120మంది మహిళలు శిక్షణ పొందారన్నారు. ఈ శిక్షణకు మహిళలు ఒక్కొక్కరూ రూ 300 చెల్లించాల్సి ఉండేదని కానీ ఆ భారం వారిపై పడకుండా శిక్షకురాలుకి పదివేల వేతనం తన సొంత ఖర్చులతో ఇచ్చినట్లు తెలిపారు. ఈ కుట్టు శిక్షణలో మహిళలు రాణించేందుకు దోహదపడుతుందని మహిళలు ఎవరిపై ఆధారపడకుండా స్వశక్తితో, స్వయం సమృద్ధి' సాధిస్తారన్నారు. ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాలను మహిళలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధిలోకి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట స్ఫూర్తి సెక్రటరీ సుమలత, ట్రెజరర్ డాకా విజయలక్ష్మి, మందడి రమాదేవి, కేతిరెడ్డి పద్మ, కొప్పు సందీప్, ముదులగర్ కళ్యాణ్, ఎండి, ఇస్మాయిల్, అనిల్, కుట్టు మిషన్ శిక్షకురాలు రేణుక తదితరులు ఉన్నారు.



## బతుకనిచ్చే తల్లి బతుకమ్మ పండుగ.. నేటి నుంచి పూల జాతర ప్రారంభం

నెల్లికుదురు/ ఇనుగుర్తి అక్టోబర్ 1 ( విజన్ ఆంధ్ర)మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక ఐనా  బతుకమ్మ సంబరాలు ప్రతి ఏటా భాద్రపద అమావాస్య పితృ (మహాలయ)అమావాస్య నాడు మొదలవుతాయి.నేటి నుంచి( సెప్టెంబర్ 2)బతుకమ్మ సంబరాలు ప్రారంభమవుతున్నాయి. శరన్నవరాత్రుల్లోని మహర్నవంతో ముగుస్తాయి. వర్షాకాలం ముగిసి శీతాకాలం సమయంలో ప్రకృతిని శోభాయ మానంగా మార్చే పూలతో జరుపుకునే వేడుక బతుకమ్మ పండుగ. కాకతీయుల కాలం నాటికే ఈ పండుగ బహుళ ప్రచారంలో ఉంది. బతుకమ్మ సాక్షాత్తు గౌరీ దేవి అని శ్రీ మహాలక్ష్మి అభేదమని చెప్తారు.విశ్వాన్ని చల్లగా చూసి అందర్నీ బతికించే తల్లి కాబట్టి గౌరీదేవి'బతుకమ్మ' గా ప్రసిద్ధి చెందింది.

శ్రీ లక్ష్మీ నీ మహిమలు గౌరమ్మ చిత్రమై తోచు నమ్మ..
భారతీదేవివై బ్రహ్మ కిల్లాలివై
పార్వతీదేవివై పరమేశ్వరానివై
పరగ శ్రీ లక్ష్మీ వై గౌరమ్మ- భార్య వైతివి హరికిని గౌరమ్మ.

అనే పాటలోని అంతరార్థాన్ని చూసినట్లయితే ముగ్గురమ్మల స్వరూపమే బతుకమ్మ అని అవగతమ వుతోంది.

బతుకమ్మ పుట్టుక గురించి..

పూర్వం చోళ రాజ్యాన్ని ధర్మాంగుడనే రాజు పాలించేవాడు. అతని భార్య సత్యవతి. ఆమె నూరు నోములు నోచింది. వాటి ప్రభావంతో ఆ దంపతులకు 100మంది సంతానం కలిగారు. అయితే వారందరూ శత్రువుల చేతిలో మరణించారు. రాజ్యం శత్రువుల వశమైపోయింది. పుత్రశూకాన్ని భరించలేని ధర్మాంగుడు-సత్యవతి దంపతులు అడవికి వెళ్లి శ్రీ మహాలక్ష్మి కోసం తపస్సు చేశారు. వారికి లక్ష్మీదేవి ప్రత్యక్షమైంది. వరం కోరుకోమంది. తమకు కూతురుగా పుట్టాలని ఆ దంపతులు కోరుకున్నారు. వారి కోరికను తీర్చడానికి సత్యవతి గర్భాన లక్ష్మీదేవి జన్మించింది. భూలోకంలో వెలసిన లక్ష్మిని చూడడానికి వచ్చిన వశిష్టాది మహామునులను ఆ బిడ్డను" బతుకమ్మా"అని దీవించారట.ఆ పేరే ఆ బిడ్డకు శాశ్వతమయిందని చెబుతారు. ఆ తర్వాత చక్రాంగుడు అనే పేరుతో మహావిష్ణువు మానవుడిగా జన్మించి ఆ అమ్మాయిని వివాహం చేసుకుంటాడు.శత్రు రాజులను జయించి ధర్మంగుడిని తిరిగి రాజుగా చేస్తాడు.

ఆనాటి కాలన ఉయ్యాలో..
ధర్మాంగూడను రాజు ఉయ్యాలో..
ఆ రాజు భార్యయూ ఉయ్యాలో..
అతి సత్యవతి అంద్రు ఉయ్యాలో..
నూరు నోములు నోమి ఉయ్యాలో..
నూరు మందిని కనియె ఉయ్యాలో..అనే పాటలో ఈ కథ కనిపిస్తుంది.

ఇంకో కథ ప్రకారం..

దక్షయజ్ఞం జరిగినప్పుడు, తన తండ్రి దక్షుడి చేతిలో భర్త మహాశివుడు పొందిన అవమానాన్ని భరించలేని సతీదేవి ఆత్మార్పణకు పాల్పడుతుంది. అప్పుడు సమస్త ఉప్పు లోకం తల్లడిల్లిపోయి బతుకమ్మా అని రోదించిందని ఆ విధంగా అమ్మవారికి బతుకమ్మ అనే పేరు వచ్చిందని చెబుతారు. ఇలా బతుకమ్మ సంబరం చుట్టూ పూలు మాల వలె అల్లుకున్న కథలు ఎన్నో ఉన్నాయి.

బతుకమ్మ సంబరాలు భాద్రపద అమావాస్య అంటే మహాలయ



అమావాస్య నాడు మొదలై ఆశ్వయుజ దశుద్ధ నవమి తో ముగుస్తాయి. వర్షాకాలపు సీజన్ పంటలు ఇంటికొచ్చే కాలం కూడా ఆరంభమవుతున్న తరుణంలో గ్రామాలన్నీ కళకళలాడుతుంటాయి. చెరువులు కుంటలు నిండి ఉంటాయి. రకరకాల పువ్వులు విరబూసి ప్రకృతి రమనీయంగా ఉంటుంది. తమకు బ్రతుకు నిచ్చే ప్రకృతి స్వరూపంగా ప్రజలు భావించి ఆరాధిస్తారు. మహిళలు రోజుకో తీరుగా రంగురంగుల పూలతో పూల గోపురాల్లా బతుకమ్మలను పేర్చి ఆరాధిస్తారు. వాటిని వృత్తాకారంలో పేర్చుతారు. సాయంత్రం వేళ ఆలయాల ఆభరణాలు, చెరువు సమీపాల వద్ద బతుకమ్మలను సమూహంగా ఉంచి  చుట్టూ  తిరుగుతూ ఉయ్యాల పాటలు పాడుతారు. కోలాట ఆటపాటలు పాడుతారు.ఎంగిలి పూల బతుకమ్మగా పిలిచే మొదటి రోజు మొదలుకొని సద్దుల బతుకమ్మగా పిలిచే ఆఖరి రోజు వరకు తొమ్మిది రకాల నైవేద్యాల్ని తొమ్మిది రోజులు బతుకమ్మకు సమర్పిస్తారు. ఆపదల నుంచి కాపాడమని చక్కటి బతుకును ఇవ్వమని తమ కుటుంబాలను గ్రామాలను చల్లగా చూడమని బతుకమ్మను వేడుకుంటారు. చివరి సద్దుల బతుకమ్మ రోజున నీటి వనరుల దగ్గరకు ఊరేగింపుగా  ఆటపాటలతో వెళ్లి పోయిరా బతుకమ్మ మళ్లీ రావమ్మా! అంటూ బతుకమ్మను సాగనంపుతారు.

# బదిలీ వెళుతున్న టీచర్ కు సన్మానం కార్యక్రమం



లక్షెట్టిపేట : విజన్ ఆంధ్ర మండలంలోని రంగపేట. గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో, పని చేసి బదిలీ పై వెళ్తున్న టీచర్ లావణ్య ., డా. బి. ఆర్. అంబేద్కర్ వారసుల కాలనీ, ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది, లావణ్య టీచర్. .ఎంతో మంది పిల్లకు ఉన్నతమైన విద్యను అందించి , పిల్లలు పోటీ పరీక్షలలు ఎంపికైయే విదంగా పిల్లలకు బోధన అందించి పిల్లలకు చదువు కోసం ఎంతగానో కృషి చేసినారు వారు పిల్లలకు చేసిన చేవ ఎన్నటికీ గ్రామ ప్రజలు మర్చిపోలేరు, అనంతరం కల్పన . టీచర్ కు.స్వాగతం పలికి వారిని సన్మానించడంలి జరిగింది ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు. తిరుపతి, అంబేద్కర్ జిల్లా కమిటీ నాయకులు చిప్పకుర్తి నారాయణ, మండల నాయకులు తోటపల్లి మహేందర్,తోటపల్లి సతీష్,కోడిజుట్టు స్వామి,కలమడుగు సిసింద్రీ, కోడిజుట్టు శివ,కలమడుగు శ్రీకాంత్, బిరుదుల అక్షయ్, మంతెన ప్రతిప్, దాసరి గోవర్ధన్ మరియు టీచర్స్, పేరెంట్స్ పిల్లలు పాల్గొన్నారు

# వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా మాదిగ సామాజిక వర్గానికి కేటాయించాలని ఎమ్మార్పీఎస్ విజ్ఞప్తి

వేములవాడ అక్టోబర్ 01 (విజన్ ఆంధ్ర) ఎస్సీ రిజర్వుడ్ అయిన వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ గా మాదిగ సామాజిక వర్గానికి కేటాయించాలని ఎమ్మార్పీఎస్ నిరసన కార్యక్రమ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధిక జనాభా కలిగిన మాదిగ సామాజిక వర్గానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వకపోవడం చాలా బాధాకరమైనదని వారి ఆవేదన వ్యక్తం చేస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో మాదిగలకు ప్రాధాన్యత ఇవ్వాలని వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని మాదిగ సామాజిక వర్గానికి కేటాయించాలని వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు విజ్ఞప్తి చేశారు ఇట్టి కార్యక్రమంలో ఆవునూరి ప్రభాకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు, కానాపురం లక్ష్మణ్ మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు, గుండా థామస్ మాదిగ రాష్ట్ర నాయకులు, ఆవునూరి లచ్చన్న సీనియర్ నాయకులు, నేదురి బాబు సీనియర్ నాయకులు, ఆవునూరి తిరుపతి ఎంఆర్పిఎస్ నాయకులు, జింక శ్రీధర్ బహుజన జిల్లా అధ్యక్షులు,



అంబేద్కర్ సంఘ నాయకులు గుడిసె మనోజ్ కుమార్, బొడ్డు నారాయణ, సమాల ప్రతాప్, మ్యాకల బాబు, కొమ్ము రణధీర్, పొత్తూరి స్వామి, బొడ్డు ఎల్లయ్య, రోమాల ఆశయ్య, దొంతుల సంజయ్, సుంకపాక శంకర్, సామల స్వామి, మార అనిల్, జింక శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# ఆదర్శ ప్రభుత్వ డిగ్రీ కళాశాలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

లక్షెట్టిపేట .. విజన్ ఆంధ్ర.. ప్రభుత్వ ఆదర్శ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం ఐక్యుఏసి కళా సాంస్కృతిక విభాగం మహిళా సాధికరతా విభాగాల సంయుక్త అధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. తీరొక్క రకాల పూవులను తీసుకువచ్చి మహిళా అధ్యాపకులు, విద్యార్థినులు బతుకమ్మలను తయారు చేశారు. తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా చప్పట్లు కొడుతూ బతుకమ్మ పాటలు పాడి ఆటలు ఆడారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. సంతోష్ మహాత్మ గారు మాట్లాడుతూ తెలంగాణలో బతుకమ్మ పండుగ సంప్రదాయంగా వస్తున్న ఒక గొప్ప సంస్కృతి అని కొనియాడారు. బతుకమ్మలో తెలంగాణ పల్లె జీవితం కనిపిస్తుందని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో బతుకమ్మ ప్రాధాన్యత మరువలేనిది అని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శంకరయ్య తెలుగు విభాగం అధ్యక్షులు కల్చరల్ కో ఆర్డినేటర్ డా. తన్నీరు సురేష్ ఐక్యుఏసి కో ఆర్డినేటర్ ప్రేమలత



అధ్యాపకులు తిరుపతి, సంతోష్, నాగేశ్వర్, చంద్రశేఖర్ రాజ్ కుమార్, కవిత మల్లన్న సంద్యారా,ణి , స్వప్న శ్రీనివాస్,మహేశ్ కుమార్, నాగేందర్, బోధనేతర సిబ్బంది మల్లారెడ్డి శ్రీనివాస్ శంకర్ వెంకటేష్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# బోడుప్పల్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

## అధ్యక్షునిగా ముంగళి సురేష్



మేడిపల్లి,అక్టోబర్ 01(విజన్ ఆంధ్ర) : బోడుప్పల్ నాయి బ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షునిగా ముంగలి సురేష్,ప్రధాన కార్యదర్శి-పి. నరేష్,గౌరవ అధ్యక్షులుగా టి.సాయి బాబా,ఏ. పరశురాములు,ముఖ్య సలహాదారులుగా పి .వెంకటేష్, తిరుపతి,పోచయ్య,ఉపాధ్యక్షుడు గా సి. ఆంజనేయులు,కార్యనిర్వహక అధ్యక్షుడుగా ఎన్. సుదర్శన్,కోశాధికారి ఎస్.సతీష్,కార్యదర్శి పి. వెంకటేష్, సంయుక్త కార్యదర్శి బి. సిద్దు రాములు,ప్రచార కార్యదర్శి కె. జానకి రామ్ లను ఎన్నుకోవడం జరిగింది.

# కల్వల సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శిగా తాడబోయిన లింగమ్మ ఎన్నిక

కేసముద్రం, అక్టోబర్ 01(విజన్ ఆంధ్ర): మండలం లోని కల్వల గ్రామంలో మంగళవారం నిర్వహించిన గ్రామ శాఖ మహాసభలో గ్రామ నూతన కమిటీని ఎన్నుకున్నారు. సిపిఎం పార్టీ కల్వల గ్రామ శాఖ కార్యదర్శిగా తాడబోయిన లింగమ్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కల్వల గ్రామ శాఖ కార్యదర్శి తాడబోయిన లింగమ్మ మాట్లాడుతూ శాఖ కార్యదర్శిగా ఎంపిక చేసిన గ్రామ, జిల్లా కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ రాబోయే రోజులలో గ్రామంలో ప్రజా సమస్యలపై ముందుండి పోరాటాలు నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. అలాగే కల్వల గ్రామ మహిళా సోదరీమణులందరికీ సిపిఎం గ్రామ శాఖ తరపున ఎంగిలి పూలు, సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలుపుతూ మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ సందర్భంగా మంచిగా అలంకరించిన రెండు బతుకమ్మలకు, ఇద్దరు మహిళలకు, చివరి రోజు సద్దుల బతుకమ్మ సందర్భంగా అందంగా తీర్చిదిద్దిన ముగ్గురి మహిళలు, బతుకమ్మలకు సిపిఎం పార్టీ కల్వల గ్రామ శాఖ తరపున బహుమతులను చివరి రోజు బతుకమ్మ గ్రౌండ్ దగ్గర పంపిణీ చేయబడునని తెలిపారు.



# 'విద్యార్థుల చదువులో తల్లిదండ్రుల పాత్ర కీలకం



ఇచ్చోడ అక్టోబర్ 01 (విజన్ ఆంధ్ర): విద్యార్థులు చదువులో రాణించాలంటే తల్లిదండ్రుల పాత్ర కిలకమని ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణలత అన్నారు. ఇచ్చోడ మండలంలోని మేడిగూడ ఆశ్రమ బాలికల పాఠశాలలో మంగళవారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. దసరా సెలవుల సందర్భంగా సెలవు దినాలలో విద్యార్థులను జాగ్రత్తగా ఉంచి, ప్రతిరోజు తమ విద్యార్థులను చదివించాలని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బిజెపి మతోన్మాద విధానాలు దేశానికి ప్రమాదకరం

## సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

కేసముద్రం, అక్టోబర్ 01(విజన్ ఆంధ్ర): దేశంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద విధానాల వల్ల ప్రజల్లో గందరగోళ పరిస్థితులు పెరిగిపోతున్నాయని, బిజెపి మతోన్మాద విధానాలను ప్రతిఘటించాలని సిపిఎం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం కేసముద్రం మండలం కల్వల గ్రామంలో సుంకరి వెంకన్న అధ్యక్షతన నిర్వహించిన సిపిఎం గ్రామ శాఖ మహాసభకు సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ దేశంలో పేదరికం, నిరుద్యోగం పెరిగిపోతుంటే మోడీ మాత్రం మతోన్మాద జపం చేస్తున్నాడని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా దేశంలో ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా మాట్లాడుతున్నారన్నారు. బిజెపి ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చి పది మాసాలైనా ధరలు తగ్గించకపోగా నిత్యవసర ధరలు పెంచి దేశంలోని పేద, మధ్యతరగతి కుటుంబాలపై భారం మోపుతున్నారని అన్నారు. దేశంలో మహిళలపై రోజురోజుకు పెరుగుతున్న అఘాయిత్యాలను, అత్యాచారాలను అరికట్టడంలో మోడీ ప్రభుత్వం విఫలమైందన్నారు. మహిళలపై అత్యాచారాలకు పాల్పడుతున్న



వారిని కఠినంగా శిక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, కేసముద్రం మండల పార్టీ నిర్మాణ బాధ్యులు గునిగంటి రాజన్న, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి నక్క సైదులు, సిపిఎం కేసముద్రం మండల కార్యదర్శి మోడెం వెంకటేశ్వర్లు, సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు, మండల కమిటీ సభ్యులు తాడబోయిన శ్రీశైలం, అల్లుగొండ సావిత్ర, కావటి నర్సయ్య, చాగంటి కిషన్, శాఖ సభ్యులు పోతరబోయిన ఉప్పలయ్య, కొడకండ్ల సత్తిరెడ్డి, మల్లెపాక యాకయ్య, వివిధ రంగాల కార్మికులు చెక్కల కట్టయ్య, ముప్ప రవి, లింగాల వెంకన్న, భాష తదితరులు పాల్గొన్నారు.

# మట్టి తరలింపును ఆపండి -తాసిల్దార్‌కు వినతి



స్టేషన్ ఘన్ పూర్, అక్టోబర్ 1 (విజన్ ఆంధ్ర): ఎలాంటి అనుమతులు లేకుండా, అక్రమంగా సాగుతున్న మట్టి తరలింపును ఆపాలని జనగామ జిల్లా చిల్పూర్ మండలం కృష్ణాజి గూడెం గ్రామస్తులు మంగళవారం తహసిల్దార్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాధం రాజేందర్, మాజీ ఉపసర్పంచ్ సాదం రవిలు మాట్లాడుతూ గ్రామ శివారులోని శంభు ఏనే నుండి అర్ధరాత్రి దాటిన తర్వాత టిప్పర్ల ద్వారా మట్టిని అక్రమంగా తరలిస్తున్నారని ఆరోపించారు. ఎలాంటి అనుమతులు లేకుండా సాగుతున్న అక్రమ మట్టి తరలింపుతో దుమ్ము ధూళి లేసి అనారోగ్యం బారిన పడుతున్నారని ఆరోపించారు. మంగళవారం తెల్లవారుజామున నాలుగు టిప్పర్లు రాగా రెండింటినీ అడ్డుకొని పోలీస్ స్టేషన్లో అప్పగించినట్లు తెలిపారు. ఇప్పటికైనా రెవెన్యూ, అధికారులు స్పందించి అక్రమంగా సాగుతున్న మట్టి తరలింపును అడ్డుకోవాలని అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగోల్ల భీమన్న, వడ్లకొండ యాదగిరి, పుట్ట రాజశేఖర్ రెడ్డి, వేముల వెంకటేశ్వర్లు, ఎర్రబెల్లి క్రాంతికుమార్, కోతి మురళీ, కుంచాల రాజు, బైరగోని రామచంద్రం, రాజమల్లు, బుగ్గొల్ల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ పెంపుపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలి

**అక్టోబర్ 25-27తేదీల్లో ఎన్ పి ఆర్ డి రాష్ట్ర 4వ మహాసభలు**

**33 జిల్లాల నుండి 450 మంది ప్రతినిధులు హాజరు.**

**.....రాష్ట్ర అధ్యక్షులు కె వెంకట్**

**ప్రధాన కార్యదర్శి ఎం. అడివయ్య**



సంగారెడ్డి అక్టోబర్ 01 విజన్ ఆంధ్ర ప్రతినిది: పెన్షన్ పెంపు, ప్రతి నెల మొదటి వారంలో పెన్షన్ చేలించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర కార్యదర్శి యం అడివయ్య డిమాండ్ చేశారు. చిక్కడపల్లి రాష్ట్ర కార్యాలయంలో మేడ్చల్, హైదరాబాద్ జిల్లా కమిటీల సమావేశం సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె వెంకట్ అధ్యక్షతన జరిగింది.

లిఈ సందర్బంగా అడివయ్య మాట్లాడుతూలి అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. 10 నెలల నుండి 44 లక్షల మంది ఆసరా పెన్షన్ లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ పెంపు కోసం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. తీవ్ర వైకాల్యం కలిగిన వికలాంగులకు ప్రత్యేక అలావెన్స్ ఇవ్వడానికి లబ్ధిదారుల ఎంపిక వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. సదరం క్యాంపుల నిర్వహణ అస్తవ్యాస్తంగా తయారు అయ్యిందన్నారు.క్యాంపుల దగ్గర కనీస సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 21రకాల వైకల్యాల ప్రకారం వికలాంగుల జనాభా లెక్కలు తీయాలని డిమాండ్ చేశారు. నామినేటెడ్ పదవులలో వికలాంగులకు రిజర్వేషన్ అమలు చేసే విదంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్రా ప్రభుత్వాలు వికలాంగుల సంక్షేమం, సాధికారత కోసం ప్రత్యేక పథకాలను అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో వికలాంగులు ఎదురుకుంటున్న సమస్యలపై చర్చించడం కోసం అక్టోబర్ 25-27 తేదీల్లో ఎన్ పి ఆర్ డి రాష్ట్ర 4వ మహాసభలు హైదరాబాద్ లో నిర్వహిస్తున్నామని తెలిపారు. మహాసభలకు 33 జిల్లాల నుండి 450మంది ప్రతినిధులు హాజరు అవుతున్నారని తెలిపారు. మహాసభలను జయప్రదం చేయాలని కోరారు.

ఈ సమావేశంలో ఎన్ పి ఆర్ డి హైదరాబాద్ సిటీ గౌరవ అధ్యక్షురాలు పి శశికల, కార్యదర్శి ఆర్ వెంకటేష్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు చంద్రమోహన్, వర్కింగ్ ప్రెసిడెంట్ సుల్తాన్ రమేష్, కోశాధికారి జె మల్లేష్, జిల్లా నాయకులు ఆదర్శ్,మహమ్మద్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ పెంపుపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలి

**అక్టోబర్ 25-27తేదీల్లో ఎన్ పి ఆర్ డి రాష్ట్ర 4వ మహాసభలు**

**లి33 జిల్లాల నుండి 450 మంది ప్రతినిధులు హాజరు.**

**.....రాష్ట్ర అధ్యక్షులు కె వెంకట్**

**ప్రధాన కార్యదర్శి ఎం. అడివయ్య**



సంగారెడ్డి అక్టోబర్ 01 విజన్ ఆంధ్ర ప్రతినిది:

పెన్షన్ పెంపు, ప్రతి నెల మొదటి వారంలో పెన్షన్ చేలించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర కార్యదర్శి యం అడివయ్య డిమాండ్ చేశారు.

చిక్కడపల్లి రాష్ట్ర కార్యాలయంలో మేడ్చల్, హైదరాబాద్ జిల్లా కమిటీల సమావేశం సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె వెంకట్ అధ్యక్షతన జరిగింది.

లిఈ సందర్బంగా అడివయ్య మాట్లాడుతూలి అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. 10 నెలల నుండి 44 లక్షల మంది ఆసరా పెన్షన్ లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ పెంపు కోసం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. తీవ్ర వైకాల్యం కలిగిన వికలాంగులకు ప్రత్యేక అలావెన్స్ ఇవ్వడానికి లబ్ధిదారుల ఎంపిక వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. సదరం క్యాంపుల నిర్వహణ అస్తవ్యాస్తంగా తయారు అయ్యిందన్నారు.క్యాంపుల దగ్గర కనీస సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ%శీ% 21రకాల వైకల్యాల ప్రకారం వికలాంగుల జనాభా లెక్కలు తీయాలని డిమాండ్ చేశారు. నామినేటెడ్ పదవులలో వికలాంగులకు రిజర్వేషన్ అమలు చేసే విదంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్రా ప్రభుత్వాలు వికలాంగుల సంక్షేమ%శీ%, సాధికారత కోసం ప్రత్యేక పథకాలను అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో వికలాంగులు ఎదురుకుంటున్న సమస్యలపై చర్చించడం కోసం అక్టోబర్ 25-27 తేదీల్లో ఎన్ పి ఆర్ డి రాష్ట్ర 4వ మహాసభలు హైదరాబాద్ లో నిర్వహిస్తున్నామని తెలిపారు. మహాసభలకు 33 జిల్లాల నుండి 450మంది ప్రతినిధులు హాజరు అవుతున్నారని తెలిపారు. మహాసభలను జయప్రదం చేయాలని కోరారు.

ఈ సమావేశంలో ఎన్ పి ఆర్ డి హైదరాబాద్ సిటీ గౌరవ అధ్యక్షురాలు పి శశికల, కార్యదర్శి ఆర్ వెంకటేష్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు చంద్రమోహన్, వర్కింగ్ ప్రెసిడెంట్ సుల్తాన్ రమేష్, కోశాధికారి జె మల్లేష్, జిల్లా నాయకులు ఆదర్శ్,మహమ్మద్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ గ్యాస్ ప్రొసీడింగ్ పత్రాలను పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి



అలంపూర్ అక్టోబర్ 1(విజన్ ఆంధ్ర) అయిజ: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ప్రతి రేషన్ కార్డు ఉన్న మహిళకు ప్రతి గ్యాస్ సిలిండర్ పై 500 సబ్సిడీ రూపాయలు ఇవ్వడం జరుగుతుంది. ఇట్టి పథకంలో భాగంగా అయిజ మున్సిపాలిటీ నందు 19వ వార్డు 11వ వార్డు నందు గ్యాస్ సబ్సిడీ లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి, అయిజ పట్టణ అధ్యక్షులు అడ్వకేట్ మధు కుమార్ ప్రోసిడింగ్లు అందజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమన్న, ఐజ పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు ఉప్పరి బసవరాజు, ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మధు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు శాలి ఫైల్ మాన్, తెలుగు బీసన్న, భీమన్న, తెలుగు రాముడు, చిన్న కృష్ణ, భీమయ్య చారి, తాయప్ప మొదలగు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వీడ్కోలు సమావేశానికి హాజరైన:ఎమ్మెల్యే



అలంపూర్ అక్టోబర్ 1(విజన్ ఆంధ్ర) కర్నూల్‌లోని ఏ జెడ్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన ఇంటెలిజెన్సీ ఏఎస్ఐ లక్ష్మన్న వీడ్కోలు సమావేశానికి అలంపూర్ శాసనసభ్యుడు హాజరై పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పరమేశ్వర్ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి,తిప్పారెడ్డి,పుల్లూరు రఘురెడ్డి,ప్రభాకర్ రెడ్డి,వెంకట్రామయ్య శెట్టి,చక్రపాణి రెడ్డి,గోపాల్ రెడ్డి,భాస్కర్,సూర్య,తదితరులు పాల్గొన్నారు.

## చుక్కల ఉదయ్ చందర్ మృతి పట్ల ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ సంతాపం



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 01( విజన్ ఆంధ్ర )

చుక్కల ఉదయ్ చందర్ మృతి పట్ల మాజీమంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ గ సంతాపం ప్రకటించారు. సీనియర్ టీడీపీ జిల్లా అధ్యక్షుడిగా పనిచేసిన చుక్కల ఉదయ్ చందర్ ఆకస్మిక మరణం బాధాకరమని అన్నారు. టిడిపి హయంలో పార్టీ అన్ని కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారితో ఉన్న అనుబంధాన్ని ఎమ్మెల్సీ సత్యవతి గుర్తు చేసుకున్నారు. చుక్కల ఉదయ్ చందర్ మృతి ఆ ప్రాంత ప్రజలకు తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# మృతుడి కుటుంబానికి చేయూత



స్టేషన్ ఘన్ పూర్, అక్టోబర్ 1 (విజన్ ఆంధ్ర): అనారోగ్యంతో ఇటీవల మరణించిన గాదరి వెంకట నరసయ్య కుటుంబానికి 'మాజీ సర్పంచ్' ఇల్లందుల ప్రతాప్ కుమారుడు ఇల్లందుల రాజ్ నారాయణ 50 కిలోల బియ్యం అందించారు. కార్యక్రమంలో గాదర శివరాం, గాదర శంకర్, గాదర అంబేద్కర్, గాదర వేణు, తిరుమలనాధ స్వామి ఆలయ వైస్ చైర్మన్ సమ్మయ్య, మాజీ వార్డు సభ్యుడు కొలిపాక వేణు, గట్టు వినయ్, గట్టు చిరంజీవి, ఇల్లందుల రాజు, గిరి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో.... అష్టదళ పాద పద్మారాధన పూజ



స్టేషన్ ఘన్ పూర్, అక్టోబర్ 1 (విజన్ ఆంధ్ర): జనగామ జిల్లా చిల్పూర్ మండలం చిల్పూర్శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం పురస్కరించుకొని శ్రీ స్వామివారికి 'అష్టదళ పాద పద్మారాధన పూజ' బంగారు పద్మాలతో ఘనంగా నిర్వహించారు. దేవాలయ మాజీ చైర్మన్, శాశ్వత దాత పొట్లపల్లి శ్రీధర్ రావు, కిరణ్మయి దంపతులు రూ. 516లు చెల్లించి ప్రత్యేక పూజ నిర్వహించారు. వివిధ గ్రామాల భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించినారు.

కార్యనిర్వహణాధికారి మోహన్ బాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ మోహన్ గారు, అర్చకులు రవీందర్ శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## టీచర్ ఎమ్మెల్సీ ఓటు ప్రక్రియ ప్రారంభం.. -తాసిల్దార్ శ్వేతా రావు..



రేగొండ,అక్టోబర్ 1 (విజన్ ఆంధ్ర) వరంగల్, ఖమ్మం నల్గొండ ఎమ్మెల్సీ టీచర్స్ పదవి కాలం మార్చి 29న ముగుస్తున్న నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా (భూపాలపల్లి) 108 నియోజకవర్గంలోనీ మండలాలకు చెందిన అర్హులైన ఉపాధ్యాయులు ఓటు నమోదు ప్రక్రియ ప్రారంభం అయ్యాయని తాసిల్దార్ శ్వేతారావు పేర్కొన్నారు. వరంగల్ ఖమ్మం నల్గొండ టీచర్ ఎమ్మెల్సీ పదవి కాలం రాబోవు సంవత్సరం మార్చి 29న ముగిస్తున్న నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశం మేరకు ఈ సంవత్సరం సెప్టెంబర్ 30 సోమవారం నుంచి అర్హులైన టీచర్లు నవంబర్ 6 వరకు తమ ఓటు నమోదు చేసుకోవాలని ఎమ్మార్వో శ్వేత రావు సూచించారు.టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎన్నికల్లో తమ ఓటును కలిగి ఉండేందుకు అర్హులైన టీచర్స్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఎలక్షన్ -కమిషన్ ఆదేశంతో భూపాలపల్లి జిల్లాలోని 108 పరిధి మండలాలోని ఉపాధ్యాయులు నవంబర్ 6 వరకు తమ ఓటు నమోదు కోసం అవకాశాలు ఉన్న నేపథ్యంలో అర్హులైన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలను ఎమ్మార్వో శ్వేత రావు ఒక ప్రకటనలో కోరారు.

# ప్రతి ఒక్కరూ వయో వృద్ధులను గౌరవించాలి..

▶వయోవృద్ధులకు జిల్లా కేంద్రంలో సంక్షేమ భవన నిర్మాణం..

▶జనరల్ హాస్పిటల్ నందు వయోవృద్ధుల కొరకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు..

▶జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట అక్టోబర్ 01:(విజన్ ఆంధ్ర) : ప్రతి ఒక్కరూ వయోవృద్ధులను గౌరవంగా చూడాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు.

మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరం నందు జిల్లా సంక్షేమ శాఖ ద్వారా అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ అదనపు కలెక్టర్ బిఎస్ లత తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ తేజస్ మాట్లాడుతూ తల్లిదండ్రుల పోషణ ,సంరక్షణ చట్టంపై అవగాహన కలిగి ఉండాలని, వయోవృద్ధులు ఆరోగ్యం, ఆస్థి ని ఎప్పుడూ కాపాడుకోవాలని కలెక్టర్ తెలిపారు. సూర్యాపేట పట్టణంలో వయోవృద్ధుల సంక్షేమం కొరకు భవన నిర్మాణాన్ని డిసెంబర్ కల్లా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. వయోవృద్ధుల కొరకు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నందు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేస్తామని, వయోవృద్ధులు ఆస్పత్రికి వెళ్ళినప్పుడు వారిని సంప్రదించాలని కలెక్టర్ కోరారు. ఈసారి జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో చాల మంది తమను కొడుకులు పోషించడం లేదని తల్లిదండ్రులు రావడం చాలా బాధ వేసింది అని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. ప్రతి శుక్రవారం వయోవృద్ధులు ఆర్డీవో కార్యాలయంలో తమ సమస్యలపై దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. వయోవృద్ధుల సమస్యలను, మెయింటినెన్స్ ఆర్డీవోలు చూస్తారని,వారి ఆస్థి,భూముల మార్పిడి, జిల్లా అప్పిలేట్ ట్రిబునల్స్



కలెక్టర్ తో సమస్యలు పరిష్కరించినట్లు తెలిపారు. ప్రతి రెవెన్యూ డివిజన్ కి ఒక కమిటీ ఏర్పాటు చేసి వయోవృద్ధుల సమస్యలను సత్వరం పరిష్కరిస్తామని కలెక్టర్ తేజస్ అన్నారు. వయోవృద్ధులకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో పాల్గొన్న వయోవృద్ధులందరికీ కలెక్టర్ స్వయంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో డిడబ్ల్యు ఓ నర్సింగరావు, ఆర్డిఓ వేణుమాధవ్, డిఎస్పి రవికుమార్, వయోవృద్ధుల సంఘం అధ్యక్షులు రాంబాబు, సెక్రెటరీ అమీర్ ఖాన్, ఓల్డ్ ఏజ్ హోమ్ ఇన్చార్జ్ సత్యనారాయణ, విజయమ్మ ,సావిత్రమ్మ, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక పట్టణంగా వేములవాడ అభివృద్ధికి చర్యలు: దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్

▶వేములవాడ అభివృద్ధికి పకడ్బందీ మాస్టర్ ప్లాన్ రూపకల్పన

▶మొదటి దశలో 70 కోట్ల నిధులతో ప్రధాన ఆలయ విస్తరణకు శ్రీకారంలి

▶భక్తులకు వేగంగా దర్శనం, మంచి వసతి, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పనకు కృషిలి

▶వేములవాడ ఆలయ అభివృద్ధి మాస్టర్ ప్లాన్ రూపకల్పన పై రివ్యూ నిర్వహించిన ప్రిన్సిపల్ సెక్రటరీలి

వేములవాడ అక్టోబర్ 01 (విజన్ ఆంధ్ర) ఆధ్యాత్మిక పట్టణంగా వేములవాడ అభివృద్ధి అయ్యే దిశగా చర్యలు తీసుకోవాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ అన్నారు. మంగళవారం వేములవాడ లో పర్యటించిన దేవాదయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ , జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ లతో కలిసి చైర్మన్ గెస్ట్ హౌస్ సమావేశ మందిరంలో వేములవాడ ఆలయ విస్తరణ, అభివృద్ధి , సుందరీకరణ, మాస్టర్ ప్లాన్ రూపకల్పన పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.వేములవాడ ఆలయాన్ని చారిత్రాత్మక, సాంస్కృతిక, ఆధ్యాత్మికంగా అభివృద్ధి చేసేందుకు రూపొందించిన ప్రణాళికలు, చేపట్టే పనులు, వాటి స్థితిగతులు తదితరులు అంశాల పై అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు ప్రిన్సిపల్ సెక్రటరీ కు వివరించారు. వేములవాడ కు 35 కిమి పరిసరాలలో ఉన్న కొండగట్టు, నాంపల్లి గుట్ట, సిరిసిల్ల వెంకటేశ్వర స్వామి దేవాలయం, ఇతర ఆలయాలు, కరీంనగర్ లోయర్ మ్యానేర్ డాం, ఎలగందుల ఫోర్ట్, అనంత సాగర్ వాటర్ ఫాల్స్, రామడుగు కోట మొదలగు పర్యాటక ఆధ్యాత్మిక ప్రాంతాలు ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయర్ మాట్లాడుతూ వేములవాడ పట్టణానికి ఆధ్యాత్మిక శోభ తీసుకుని వచ్చే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ అన్నారు. దేవాలయం చుట్టుపక్కల అందుబాటులో ఉన్న 36 ఎకరాల భూమి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వేములవాడ రాజరాజేశ్వర ఆలయం సమీపంలో అందుబాటులో ఉన్న 36 ఎకరాల స్థలంలో వసతి గృహాలు, దేవస్థానం కార్యాలయం, పార్కింగ్ , క్యూ కాంప్లెక్స్, సాంస్కృతిక జోన్, బతుకమ్మ పండుగ నిర్వహణకు సాంస్కృతిక వేదిక, ఇతర అభివృద్ధి పనుల కోసం 275 కోట్లతో సమగ్ర ప్రణాళిక రూపోందించాలని అన్నారు. ప్రస్తుతం అందించే ప్రతిపాదనలు ప్రస్తుత, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తయారు చేయాలని కలెక్టర్ సూచించారు

వేములవాడ పట్టణంలోని బస్టాండ్, రాబోయే రైల్వే స్టేషన్ నుంచి దేవాలయానికి వచ్చే కనెక్టివిటీ రోడ్లు ఆధ్యాత్మిక శోభ ఉండేలా మాస్టర్ ప్లాన్ రూపకల్పన జరగాలని అన్నారు. మాస్టర్ ప్లాన్ రూపకల్పనలో



ఎక్కడ కూడా ఏ వర్గం ప్రజల మనోభావాలు దెబ్బతినేలా ఎటువంటి కార్యాచరణ చేపట్టవద్దని, మన ప్రాంతంలో కొనసాగుతున్న గంగా జమునా తహసిబ్ అదేవిధంగా కొనసాగేలా చూడాలని అన్నారు.

అనంతరం పాత్రికేయులతో లిప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందించి ముందుకు వెళ్తామని అన్నారు. రాష్ట్రంలోనే అతిపెద్ద సేవ ఆలయం ,దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ రాజరాజేశ్వర స్వామి భక్తులకు స్వామి దర్శనం వేగంగా కల్పించేందుకు మెరుగైన వసతులు కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఆలయ అభివృద్ధి కోసం ప్రభుత్వం ఇప్పటికే 50 కోట్ల నిధులను మంజూరు చేసిందని, ఆలయ విస్తరణ పట్ల ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారని, శృంగేరి పీఠ పెద్దల ఆశీస్సులు తీసుకోవడం జరిగిందని, మొదటి దశలో ఆలయ విస్తరణ శ్రీకారం చుట్టామని, ఆధ్యాత్మిక శోభతో ఉండే విధంగా ఆలయ విస్తరణ పనులు చేస్తామని అన్నారు. ఆలయ అభివృద్ధి పనులను శృంగేరి పీఠం పండితులు భక్తుల సూచనల మేరకు చేపట్టి ముందుకు వెళ్తామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో వేములవాడ రాజన్న ఆలయ పరిసరాలలో కిలోమీటర్ పరిధిలో చేపట్టబోయే నిర్మాణాలపై ఇచ్చిన జీఓ 149 రద్దు అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు.

ఈ సమావేశంలో , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అనంతరం శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనం చేసుకున్నారు.

ఈ సమావేశం లో ఆలయ ఈఓ వినోద్ రెడ్డి, ఆలయ అధికారులు, అర్కిటెక్ బృందం ప్రతినిధులు సూర్య నారయణ మూర్తి, ఆలయ పూజారులు. తదితరులు పాల్గొన్నారు...

## ప్రాథమిక పాఠశాల పట్లూరులో బతుకమ్మ సంబరాలు




మర్పల్లి, అక్టోబర్ 01(విజన్ ఆంధ్ర):బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. చిన్నారి విద్యార్థులు తయారుచేసిన రంగురంగుల బతుకమ్మలను పేర్చి బతుకమ్మ పాటలతో నృత్యాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్నేహలత గారు ఉపాధ్యాయులు విజయలక్ష్మి గారు, యశోద గారు, సరిత గారు, వీరేశంగారు శ్రీకాంత్ గారు పాల్గొన్నారు

## విద్యారంగ సమస్యలను పరిష్కరించి, పెండింగ్ ఉపకార వేతనాలు విడుదల చేయాలి



కేసముద్రం, అక్టోబర్ 01(విజన్ ఆంధ్ర): నిర్లక్ష్యానికి గురవుతున్న విద్యావ్యవస్థను గాడిలో పెట్టాలని, రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు ఎనమిది వేల కోట్లకు పైగా పెండింగ్ లో ఉన్న ఫ్రీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్షిప్ లను విడుదల చేయాలని ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి ని మంగళవారం డెమోక్రటిక్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్ కుమార్, కేయూ జేఏసీ నాయకులు మంద విక్రమ్ కోరారు. మంగళవారం కేసముద్రం మండలం అర్పణపల్లి గ్రామంలో వేం నరేందర్ రెడ్డిని కలిసి ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ బాధ్యులు అభినయ్, షకీల్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నల్ల కొమ్ము పురుగుకు నివారణకు చర్యలు తీసుకోవాలి

**-జిల్లా ఉద్యాన , పట్టుపరిశ్రమ జిల్లా అధికారి జీనుగు మరియన్న**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 01(విజన్ ఆంధ్ర ):ఆయిల్ పామ్ తోటలకు నల్లకొమ్ము పురుగు సోకినప్పుడు రైతులు మొక్కలను జీవ నియం త్రన పద్ధతుల పాటించి నివారించుకోవాలని జిల్లా ఉద్యాన %డ%పట్టుపరిశ్రమ జిల్లా అధికారి జీనుగు మరియన్న రైతులకు తెలిపారు. మంగళవారం తొర్రురు్, నర్సింహులపేట, నెల్లికుదురు, మహబూబాబాద్ మండలంలోని పామ్ ఆయిల్ తోటలను పరిశీలించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ పామ్ ఆయిల్ తోటలను నల్ల కొమ్ము పురుగు సోకే అవకాశం ఉన్నందున రైతులు 20గ్రాముల ఫోరెట్ గుళికలను మొవ్వాలో పెట్టాలని, లింగర్షక బుట్టలు వాడి నల్ల కొమ్ము ను నివారించుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో ఉద్యాన అధికారి శాంతిప్రియదర్శిని, ఆఫీస్ పర్యవేక్షణ అధికారి రాచకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పువ్వులనే పూజించే పండుగ బతుకమ్మ పండుగ

కేసముద్రం, అక్టోబర్ 01(విజన్ ఆంధ్ర): మండలం లోని శ్రీవివేకవర్ధిని హైస్కూల్లో మంగళవారం బతుకమ్మ ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు. రోజు స్కూల్ యూనిఫామ్ తో పాఠశాలకు వచ్చే విద్యార్థులు తెలుగు సాంప్రదాయ దుస్తులను ధరించి, రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి పాఠశాలకు వచ్చి, బతుకమ్మలను మధ్య ఉంచి విద్యార్థులు వాటి చుట్టూ తిరుగుతూ చప్పట్లు కొడుతూ "బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో" అని గొంతు ఎత్తి ఒకరు పాడగా, మిగతావారు ఆ పాటను అనుసరించి పాడారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ మాట్లాడుతూ ఎవరైనా భగవంతుడిని పువ్వులతో పూజిస్తారని, కానీ పువ్వులనే పూజించే పండుగ బతుకమ్మ అన్నారు. తొమ్మిది రోజులపాటు జరిగే ఈ బతుకమ్మ వేడుకలలో రోజుకు ఒక పేరుతో బతుకమ్మలను పేరుస్తారన్నారు. అనంతరం విద్యార్థులు గ్రామంలోని వీధుల గుండా కోలాటాలు వేస్తూ బతుకమ్మలతో ర్యాలీ తీయడం ఎంతగానో ఆకట్టుకున్నది. చివరగా రావణాసురుని ప్రతిమను ఏర్పాటు చేసి దహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చిర్ర నరేష్, గడ్డమీది నవీన్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.







## నేడుమహాలయ అమావాస్య లెక్చరర్ ఉమాశేషారావు

కామారెడ్డి, అక్టోబర్ 1,( విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి) : భాద్రపద మాసంలోవచ్చేఅమా వాస్య,ఆశ్వయుజఅమావాస్యలు చెప్పుకోదగినవి. భాద్రపద అమావాస్యను "మహాలయ అమావాస్య" అని,పెత్రమత్స్య ఆషాడ పూర్ణిమ ఓ మొదలు అయ బహుళ పాడ్యమి నుం డి అమావాస్య వరకు మహాల య పక్షము"లంటారు. చివర గా వచ్చే అమావాస్యను'మహా లయ అమావాస్య' అంటారు. ఈ పక్షములో పితరులు అన్నా న్ని, ప్రతిరోజూ జలమునుకోరు తారు. తండ్రి చనిపోయిన రో జున, మహాలయ పక్షములలో పితృతర్పణములు, యధా వి ధిగా శ్రాద్ధవిధులు నిర్వర్తిస్తే, పితృదేవతలంతా సంవత్స ర మంతాతృప్తిచెందుతారు,తమ వంశాభివృద్ధిని గావిస్తారు. వా రు ఉత్తమ గతిని పొందు తా రు. ఈ విషయాలన్నీ నిర్ణయ సింధువు, నిర్ణయ దీపికా గ్రంథములు పేర్కొన్నాయి. భాద్రపద మాసంలో శు క్లపక్షం దేవపదము, కృష్ణపక్షం పితృపదము, అదే మహాలయ పక్షముమహాన్ అలయః, మహల్ అలం యాతీతివా అనగా పితృదేవతలకిది గొప్ప ఆలయము, పితృదేవతల యందు మనస్సు లీనమగుట, పుత్రులిచ్చు తర్పణాదులకు పితృదేవతలు తృప్తిని పొందుట, అని అర్థములు.

అమావాస్యఅంతరార్థం'అమా' అంటే "దానితోపాటు", 'వాస్య' అంటే వహించటం. చంద్రుడు, సూర్యుడిలో చేరి, సూర్యుడి తోపాటు వసించే రోజు కాబట్టి 'అమావాస్య'అన్నారు.సూర్యుడు స్వయం చైతన్యం. చంద్రు డు జీవుడే. మనస్సుకు అధిప తి. అదే చంద్రుని ఉపాధి.మన స్సుపరమచైతన్యంలోలయమై తే, జీవుడికి జీవభావం పోయి దైవభావం సిద్ధిస్తుంది. అదేనిజ మైన అమావాస్య. చంద్రమం డలం ఉపరితలం మీద నివ సిం చే పితృదేవతలకు, అమా వాస్య తిథి మిట్టమధ్యాహ్నామవుతుంది. అందుకే భాద్రపద అమావాస్య రోజున, దీపావళి అమావాస్య రోజున పితృదేవ తలు పుత్రులిచ్చే తర్పణము లకు ఎదురు చూస్తూ ఉంటా రని ధర్మగ్రంథాలు తెలుపు తున్నాయి. మత్స్యపురాణగాథ పితృదేవతలు ఏడు గణము లుగా ఉన్నారు. వారి మానవ పుత్రికఅచ్ఛోద".పితృదేవతలు ఒక సరస్సును సృష్టించారు. ఆ సరస్సుకు పుత్రిక పేరు పెట్టా రు. ఆ అచ్ఛోద, సరస్సు తీరం లో తపస్సు చేసింది. పితృ దే వతలు సంతుష్టులై ప్రత్యక్ష మ య్యారు.వరముకోరుకోమన్నారు. ఆమె వారిలో "మావసు" డను పితరుని కామ పరవశం తో వరునిగా కోరింది. యోగ భ్రష్టురాలయింది. దేవత్వంపో యి, భూమి మీదకొచ్చింది.మా వసుడు, అచ్ఛోదను కామించలేదు.కనుకఅచ్ఛోద"మావస్య" అనగా ప్రియురాలు అధీనురాలు కాలేకపోయింది. కనుక. "మావస్య" కాని ఆమె "అమావస్య" లేక "అమావా స్య" అయింది. తన తపస్సుచే పితరులను తృప్తినొందించిన అమావాస్య అనగా అచ్ఛోద, పితరులకు ప్రీతిపాత్రమ యిం ది. అందువలన, పితృదేవతల కు అమావాస్య తిథి యందు పితులకు అర్పించిన తర్పణా ది క్రియలు, అనంత ఫలప్ర దము,ముఖ్యంగాసంతానమునకు క్షేమము, అభివృద్ధికరము. తప్పును తెలిసికొన్న అచ్ఛోది మరల తపోదీక్ష వహించింది. జననీ జనకులను ప్రేమాను రా గాలను అందించి, మరణానం తరం కూడా వారికోసం యథా విధిగా నైమిత్తిక కర్మల నాచరిం చి, పితృతర్పణాదులనిస్తే, వారి ఋణం తీర్చుకున్న వాళ్ల వుతారని, పితరుల ఆశీస్సు లతో వంశాభివృద్ధి జరుగు తుందని చెప్తోంది మహాలయ అమావాస్య

## ముంపు గ్రామ ప్రజలకు అండగా ఉంటా : మైనంపల్లి

...మొదటి పేజీ తరువాయి...

గజ్వేల్, 01 అక్టోబర్ 2024 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో మల్లన్నసాగర్ భూ నిర్వాసితుల కాలనీలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి తో కలిసి కాంగ్రెస్ నాయకుడు మైనంపల్లి హన్మంతరావు పర్యటించి భూ నిర్వాసితుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మైనంపల్లి మీడియాతో మాట్లాడుతూ హరీష్ రావు, కేటీఆర్ కు గజ్వేల్ నుండి హెచ్చరిస్తున్నా హైడ్రా పనులలో ప్రజలను రెచ్చగొడుతున్నారని, ఏ ఒక్కరి ప్రజల ప్రాణం పోయిన మీరే బాధ్యత వహించాలని, ఏ ఒక్కరి ప్రాణం పోయినా సహించేది లేదని అన్నారు. ప్రజల కోసం అవసరమైతే నేను పెట్రోల్ పోసుకొని మరణిస్తానని మీరు సిద్ధమా అని అన్నారు. హైదరాబాద్ లో అక్రమ కట్టడాలు కడితే నిర్ధాక్షిణ్యంగా కూల్చేస్తామని గతంలో కేసీఆర్, కేటీఆర్ చెప్పడం జరిగిందనీ గుర్తు చేశారు. కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు బ్లాక్ మెల్ రాజకీయాలకు పాల్పడి డబ్బులు వసూలు చేసి లక్షల కోట్లకు పడగలెత్తరని, వేల కోట్ల రూపాయలు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాలకు వాడారని అన్నారు. అవసరం అయితే ప్రతిపక్ష పార్టీలు కలిసి సమావేశం ఏర్పాటు చేసుకొని సిఎం కు సలహాలు ఇవ్వాలి కానీ, ప్రజలను రెచ్చగొట్టి ప్రాణాలతో చెలగాటం ఆడటం ఏంటని అన్నారు. విజయవాడ లాగా హైదరాబాద్ కావొద్దని ముందు జాగ్రత్తగా సీఎం దృష్టి సారిస్తే హరీష్ రావు ముసలి కన్నీరు కరుస్తుండని, అజీజ్ నగర్ చెరువులో హరీష్ రావు ఫార్మ్ హౌస్ కట్టాడని ట్రిపుల్ ఆర్ రాకుండా చేశాడని, హరీష్ రావు 70 ఎకరాల ఫార్మ్ హౌస్ లోపల నుండి ట్రిపుల్ ఆర్ పోకుంటే కేసీఆర్ ఇంటి ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో ఇష్ట రీతిలో అనుమతులు ఇచ్చి హరీష్ రావు, కేటీఆర్ లు లక్షల కోట్లకు పడగలెత్తి, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి మొత్తం దోచుకుని తిన్నారని అన్నారు. కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్ లు దమ్ముంటే మీ డబ్బులు సరెండర్ చేయండి నేను నా ఆస్తులు మొత్తం సరెండర్ చేస్తా అని దీనికి సిద్ధమా అని సవాల్ విసిరారు. అవసరం అయితే ఎల్ బి స్టేడియంలో ముగ్గురం పెట్రోల్ పోసుకొని చనిపోదామని అన్నారు. అనంతరం హరీష్ రావు దత్తత గ్రామమైన గజ్వేల్ మండలం కొల్గూర్ గ్రామంలో పర్యటించి ప్రజలతో మాట్లాడుతూ మంచిగా ఉన్న ఇండ్లని హరీష్ రావు స్వయానా కూలగొట్టి మూడు సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు వారికి ఇండ్లు కట్టి ఇవ్వలేదని బాదితులు తన తో మొరపెట్టుకున్నారని మంచిగా ఉన్న ఇండ్లు కూలగొట్టి ఇంతవరకు వీరికి నష్టపరిహారం ఇవ్వలేదని , అభివృద్ధి పేరిట హైడ్రా పనులు చేస్తే ముసలి కన్నీళ్లు కారుస్తున్నారని, మీరు చేస్తే సంసారం మేము చేస్తే వ్యభిచారమా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంకుంట నర్సారెడ్డి సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి సీనియర్ నాయకులు ఎలక్షన్ రెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజు, నక్క రాములు, చిట్కుల శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం వివరాలు పక్కాగా సేకరించాలి

- ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు పరిష్కరించాలి
- రెండు పడక గదులు పంపిణీ చేయాలి
- కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- హాజరైన కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 01(విజన్ ఆంధ్ర ): ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం వివరాలు పక్కాగా సేకరించాలని ఆయా జిల్లా కలెక్టర్లను రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు, ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు, రెండు పడక గదులు, కొనుగోలు కేంద్రాల ఏర్పాటు అంశాలపై ఆయా జిల్లాల కలెక్టర్లతో మంత్రి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంగళవారం నిర్వహించగా, జిల్లా నుంచి అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు, రెవెన్యూ లెనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్, లతో కలిసి లికలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ హాజరయ్యారు.

ఈ నెల 3వ తేదీ నుంచి ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం పైలట్ ప్రాజెక్టు కింద రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలోని ఒక మున్సిపల్, గ్రామంలో కుటుంబాల వివరాలు ఇంటింటికీ తిరిగి సేకరించాలని, దీనికి నోడల్ ఆఫీసర్ ను నియమించాలని సూచించారు. సర్వే సందర్భంగా ఆయా కుటుంబాల్లో పుట్టిన, మరణించిన వారి వివరాలు తీసుకొని ఎంట్రీ చేయాలని ఆదేశించారు. ఈ నెల 8 వ తేదీ వరకు ఇది పూర్తి చేయాలని, 9 వ తేదీ స్క్రూటినీ ఉంటుందని, 10 వ తేదీన రిపోర్ట్ సబ్మిషన్ ఉంటుందని తెలిపారు. ఈ పైలట్ ప్రాజెక్టు ఆధారంగా రాష్ట్ర వ్యాప్తంగా మిగితా సర్వే పనులపై ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు.

అనంతరం ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు ఏ ఏ జిల్లాలో ఎన్ని ఉన్నాయి? ఎన్ని పూర్తి చేశారో అడిగి తెలుసుకున్నారు. ఆయా దరఖాస్తులు నిబంధనల ప్రకారం పరిష్కరించాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ని రెండు పడక గదులు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయో వివరాలు తెలుసుకున్నారు. ఇంకా ఏమైనా పనులు చేయాల్సి ఉంటే వెంటనే పూర్తి చేసి, త్వరలో పంపిణీ చేసేందుకు సిద్ధం చేయాలని సూచించారు.

కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. సన్న వడ్లకు రాష్ట్ర ప్రభుత్వం క్వింటాలుకు రూ. 500 అదనంగా అందజేయనుందని తెలిపారు. సన్న, దొడ్డ వడ్ల సేకరణకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. సన్న వడ్ల లో దొడ్డ వడ్లు కలవకుండా చూసుకోవాలని, వ్యవసాయ అధికారి పరిశీలించిన తర్వాత వాటిని పంపాలని పేర్కొన్నారు. రైతులకు ఏ ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి, సీఎస్ ఆదేశించారు.

ఈ సమావేశం లో తొర్రూరు, మహబూబాబాద్ ఆర్డీవోలు నరసింహారావు, అలివేలు , ఏడిఎస్ఎల్ఆర్ నరసింహ మూర్తి , జెడ్పిసిఓ నర్మద, డిపిఓ హరిప్రసాద్, మున్సిపల్ కమిషనర్లు శాంత కుమార్, వెంకటేశ్వర్లు, నరేష్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి కృష్ణవేణి, డీటీసీపీఓ తదితరులు పాల్గొన్నారు

# వేగంగా నాగుల చెరువు గండి పూడ్చివేత పనులు



హుజూర్ నగర్ రూరల్/ మేళ్ళ చెరువు. అక్టోబర్ 1 ( విజన్ ఆంధ్ర ప్రతినిధి) : సెప్టెంబర్ నెలలో కురిసిన భారీ వర్షాల కారణంగా సూర్యాపేట జిల్లా మేళ్ళ చెరువు మండల కేంద్రంలో గల నాగుల చెరువుకు భారీ గండి పడిన సంగతి తెలిసిందే. గండి పడిన ప్రదేశాన్ని భారీ నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి పరిశీలించారు. గండి పూడ్చి వేయడం కోసం వెంటనే 83 లక్షల రూపాయలు తక్షణమే మంజూరు చేయించారు. దీంతో నాగుల చెరువు గండి పూడ్చివేత పనులు శరవేగంగా జరుగుతున్నాయి. గండి పూడ్చివేత అత్యంత పకడ్బందీగా వేయటానికి అధికారులు చర్యలు చేపట్టారు. ఈ సారి ఎంత పెద్ద వర్షం వచ్చినా చెరువు కట్ట తట్టుకునే విధంగా చర్యలు చేపడుతున్నారు.

# కుక్కల దాడిలో 10 గొర్రెల మృతి,కొన్ని గొర్రెలకు గాయాలు




## -ఆర్థిక సాయం అందించిన షేక్ గౌసుద్దీన్

కారేపల్లి,అక్టోబర్ 01(విజన్ ఆంధ్ర) : కారేపల్లి మండల కేంద్రంలోని యాదవ బజార్‌లో గొర్రెలే జీవనాధారంగా బ్రతుకుతున్న జంగ మధు కుటుంబానికి చెందిన 10 గొర్రెలు సోమవారం రాత్రి వీధి కుక్కలు స్వైర విహారం చేయడం వల్ల కుక్కల దాడిలో మరణించాయి.కొన్ని గొర్రెలు తీవ్రంగా గాయపడ్డాయి.దీంతో జంగ మధుకు మూడు లక్షల రూపాయల నష్టం వాటిల్లినట్లు రోదిస్తూ తెలిపారు. విషయం తెలుసుకున్న స్థానిక బిఆర్ఎస్ జిల్లా మైనార్టీ నాయకుడు షేక్ గౌసుద్దీన్ మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి,5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీధి కుక్కల పైన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో కలియుల్లాఖాన్,తుపాకుల దరుగులు,జంగ వెంకటేశ్వర్లు,జిట్టబోయిన కోటయ్య,రమేష్,సాయి, మధు,తదితరులు ఉన్నారు.

# ముత్యాల చందు మరణం బిఆర్ఎస్‌కి తీరని లోటు

## - ఎమ్మెల్యే, డిసిఎంఎస్ చైర్మన్



జహీరాబాద్ అక్టోబర్ 01 (విజన్ఆంధ్ర) : జహీరాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్ లావణ్య భర్త బి.అర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్యాల చందు అకాల మరణంపై శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు, ఉమ్మడి మెదక్ జిల్లా చైర్మన్ డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్, మాజీ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మన్ తన్వీర్ బౌతికాయానికి నివాళు లర్పించి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే, డిసిఎంఎస్ చైర్మన్, బి.అర్.ఎస్ పార్టీ కుటుంబసభ్యులతో కలిసి చందు అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఆయన మరణం బి అర్ ఎస్ పార్టీ కి తీరని లోటని పేర్కొన్నారు. ఆయన మృతి పట్ల బిఆర్ఎస్ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. వారితో పాటు ఆత్మ చైర్మన్ పెంట రెడ్డి, నాయకులు మొంబర్ షేక్ ఫరీద్, మాజీ మున్సిపల్ చైర్మన్ తంజిం, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, మాజీ పట్టణ అధ్యక్షులు యాకూబ్ , మోహిఉద్దీన్, పి.ఏ.సి.ఎస్ చైర్మన్ మచెందర్, సీనియర్ నాయకులు నామ రవికిరణ్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు హిరు రాథోడ్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు శివప్ప, మాజీ సర్పంచ్ లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

# ఆదివాసీ సంస్కృతి సంప్రదాయం రేలా పాటను కాపాడుకుందాం

## - ఘురి రాయ్ సెంటర్ సభ్యులు మెస్రం శేఖర్ టీచర్



గాదిగూడ,సెప్టెంబర్ 28(విజన్ ఆంధ్రా): ఆదివాసీ సంస్కృతి సంప్రదాయం రేలా పాట కోలాట నృత్యాలు కాపాడుకొనేందుకు ఆదివాసీ రాయ్ సెంటర్ సమాజ్ పెద్దలు మన సంస్కృతి పండుగల పై అవగాహన సమావేశం ఏర్పాటు చేయాలని మెస్రం శేఖర్ టీచర్ కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొడ్డెమ్మ బతుకమ్మ పండుగ మన సంస్కృతి సంప్రదాయం కథని తెలిపారు.ముఖ్యంగా ఆదివాసీ మహిళలు యువతి యువకులు ఇలాంటి పండుగలకు దూరంగా ఉండి ఆదివాసీ సంస్కృతి సంప్రదాయం రీతిలో ఉన్నా దీపావళి దండారి రేలా పాట కోలాట నృత్యాలు చేసేందుకు సహకరించి ముందుకు రావాలని కోరారు.దయచేసి సమాజ పెద్దలు ఆలోచన చేయాలి మహిళలు సహకారం చేయాలి మన సంస్కృతి సంప్రదాయం కనుమరుగయ్యే అవకాశం ఉంది అన్నారు.డీజే సౌండ్ లో అర్థం లేని పాటలకి చాల గ్రామాలలో సంప్రదాయనికి విరుద్ధంగా ప్రోత్సాహిస్తున్నారు.దీన్ని రాయి సెంటర్ పెద్దలు గ్రామ పటేల్లు యువత యువతి అందరు విటి పై ఆలోచన చేసి దయచేసి మన సంప్రదాయం రేలా పాట నృత్యాలను మనం కాపాడుకుందామన్నారు.మన సంస్కృతి సంప్రదాయం పండుగలు కాపాడుకోవడంలో మా అందరి బాధ్యత అన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

## - సంప్రదాయ దుస్తువుల్లో అలరించిన విద్యార్థులు



జహీరాబాద్ అక్టోబర్ 01 (విజన్ఆంధ్ర) : ఝరాసంగం మండల్ పరిధిలోని కుప్పానగర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు బతుకమ్మ ఆటపాటలతో ఘనంగా నిర్వహించారు. ముందుగా విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి రంగు రంగు పూలతో బొడ్డెమ్మను పేర్చి బతుకమ్మ వేడుకను నిర్వహించారు. విద్యార్థుల ఆటపాటలతో నిర్వహించిన కోలాటం కనువిందు చేస్తుంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన

## నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరైన వ్యవసాయ శాఖ ఏఈఓ. లు



అలంపూర్ అక్టోబర్ 1(విజన్ ఆంధ్ర) అయిజ: ప్రభుత్వం తీసుకువచ్చిన డిజిటల్ క్రాప్ సర్వే క్లస్టర్ మొత్తం ఒక ఏ ఈ ఓ. చేయటం కష్టతరమైనది కావున ఇట్టి డిజిటల్ క్రాఫ్ సర్వే(డి సి ఎస్) కొరకు గ్రామ స్థాయిలో సహాయకులు నియమించాలని రాష్ట్ర వ్యవసాయ సంచాలకులు కి సమస్యలు విన్నవించినా ఇంకా పరిష్కారం చూపకుండా ఏ ఈ ఓ, లపై డి సి ఎస్. సర్వే కొరకు ఒత్తిడి తీసుకొస్తున్నందుకు నిరసనగా రాష్ట్ర వ్యవసయ విస్తరణ అధికారుల రాష్ట్ర వ్యవసాయ శాఖ జేఏసీ ఐకాస పిలుపు మేరకు మంగళవారం అయిజ మండలం లోని ఏ ఈ ఓ.లు నల్ల బ్యాడ్జి లు ధరించి విధులకు హాజరవడం జరిగింది.అలాగే జోగులాంబ గద్వాల్ జిల్లాలో అన్ని మండలాల్లో కూడా ఈ విధంగా నిరసన లో పాల్గొన్నారని జిల్లా ఏఈఓ సంఘం అధ్యక్షులు లోకరాజు అన్నారు. మా యొక్క విన్నపం ప్రభుత్వ పెద్దలు ఆలోచించి ఈ డిజిటల్ క్రాఫ్ సర్వే వెసులుబాటు కల్పించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో తేజస్విని, స్వాతి రెడ్డి, చంద్రకళ,యువరాజ్, శివ, జయన్న, శ్రీకాంత్, అరవింద్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్ పార్టీ



ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వేములవాడ రూరల్ మండలం నాగయ్యపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త చెట్టిపల్లి సాయికుమార్ గారి కుటుంబ సభ్యులకు 2లక్షల రూపాయల పార్టీ ఇన్సూరెన్స్ చెక్కును చల్మెడ లక్ష్మీ నరసింహారావు గారు అందజేశారు. ఈ సందర్భంగా చల్మెడ గారు మాట్లాడుతూ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సాయికుమార్ కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. వారి వెంట మండల అధ్యక్షుడు గోస్కుల రవి, సీనియర్ నాయకులు సుమన్, గడ్డం హన్మాండ్లు, వెల్మ బాల్రెడ్డి, పరశురామ్, పందుగు తిరుపతి, నరేష్, నాగరాజు, శంకర్, తిరుపతి, చందు తదితరులు ఉన్నారు.

# మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం : జిల్లా ఎస్పీటి శ్రీనివాస్ రావు



గద్వాల అక్టోబర్ 1(విజన్న ఆంధ్ర) హిళలు, యువతులు,బాలికలు ఆకతాయిల వలన గానీ,మరే విధమైన వేధింపుల వలన గానీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస్ రావు మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మహిళల రక్షణ కోసం షీటీమ్స్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ టీంలు పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల, పాఠశాలల విద్యార్థినులు ర్యాగింగ్,ఈవ్ టీజింగ్ లకు గురైనా,మహిళలు పని చేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైనా,బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే నిర్భయంగా షీ టీమ్ పోలీసులను ఆశ్రయిస్తే సత్వర న్యాయం చేకూరుస్తామని ఎస్పీ తెలిపారు. షీటీమ్స్ ద్వారా జిల్లా వ్యాప్తంగా అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా షీటీమ్స్ సెప్టెంబరు మాసంలో 93 హాట్స్పాట్స్ ను సందర్శించడం జరిగిందనీ,పిర్యాదులు 02 రాగా 2 ఎఫ్ఐ ఆర్ లు ,10 రెడ్ హ్యాండెడ్ కేసులు,10 పెట్టి కేసు లు,12 కౌన్సిలింగ్ లు చేసి 05 అవగహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. మహిళలు సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్,వాట్సాప్,ఇన్స్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని ,వాటిలో ఫొటోలు,వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.నేరుగా సంప్రదించలేని వారు షి టీం 8712670312 ఫోన్ నంబరుకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థినులు,మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో కళా బృందాల ద్వారా కూడా షి టీం అవగాహన సదస్సులు గ్రామాలలో నిర్వహించి చైతన్యం చెయ్యడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

# డీఎస్సీ ఫలితాలు

- పిడిచేడ్ గ్రామవాసి రేణుక ఉత్తీర్ణత
- పిడిచెడ్ గ్రామస్తుల హర్షం



గజ్వేల్ నియోజకవర్గం, 01 అక్టోబర్ 2024 (విజన్ ఆంధ్ర) : డీఎస్సీ 2024 ఫలితాలలో సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం పిడిచెడ్ గ్రామానికి చెందిన నర్సింలు కుమార్తె రేణుక జిల్లా స్థాయిలో ఎస్జీటీ విభాగం ర్యాంక్ లో ఉత్తీర్ణత పొంది ప్రభుత్వ టీచర్ ఉద్యోగం సాధించినందుకు కుటుంబ బంధు మిత్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గజ్వేల్ విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడు పంగ మోహన్ బాబు ఈ ప్రతిభ రేపటి తరం పిల్లలను విద్యావంతులను, ఉద్యోగస్తులను తయారు చేసే దిశగా ముందుకు సాగాలని కృతజ్ఞతలు తెలిపారు.

# అహంకారంతో అడ్డగోలుగా మాట్లాడుతున్న మైనంపల్లి



- దమ్ముంటే మల్లన్నసాగర్ నిర్వాసితుల సమస్యలను పరిష్కరించండి
- పెద్ద నాయకుల మీద మాట్లాడితే పెద్ద నాయకులు కాలేరు
- అధికారం ఎక్కడ ఉంటే ఆ పార్టీలోకి మారే నైజం నీది
- గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

గజ్వేల్, 01 అక్టోబర్ 2024 (విజన్ ఆంధ్ర) : నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల సమస్యలు లేవనెత్తుతున్న కేటీఆర్, హరీష్ రావు మీద అహంకారంతో అడ్డగోలుగా మాట్లాడుతూ రాజకీయాల్లో విలువలు లేకుండా చేస్తున్నారని గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. మైనంపల్లి మీడియాలో ప్రాతినిధ్యం కోసమే నోటికి ఏది వస్తే అది మాట్లాడి చిల్లరగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. ప్రజల మీద ప్రేమ్ఉంటే ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి అభివృద్ధి చేపట్టాలి కానీ ప్రతిపక్ష పార్టీ నాయకుల మీద ఉద్దేశ్య పూర్వకంగా అవాకులు చెవాకులు పేల్చి సంత మాత్రాన ప్రజలు హర్షించరనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని అన్నారు. అధికారం ఎక్కడ ఉంటే అక్కడ పార్టీలు మార్చి పదవులు అనుభవిస్తూ పార్టీలో ఉండే ఆది నాయకుల దగ్గర మెప్పుకోసం ప్రతిపక్ష పార్టీ నాయకుల మీద ఏది పడితే అది నోటికొచ్చినట్టు మాట్లాడితే ప్రజల్లో పలుచన అయ్యేది మైనంపల్లి మాత్రమే అన్నారు. పెద్ద నాయకుల మీద మాట్లాడితే పెద్ద నాయకులు కాలేరని నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం పనిచేస్తే ప్రజలు గుర్తిస్తారని అన్నారు.తెలంగాణ ప్రజలు గొప్ప విజ్ఞత కలిగినవారని ఎవరి చరిత్ర ఏమిటో తెలంగాణా ప్రజలకు తెలుసని అన్నారు. మల్లన్న సాగర్, కొండపోచమ్మ ప్రాజెక్టులను నిర్మించింది ఇక్కడ లక్షలాది ఎకరాల బీడు భూములకు నీళ్లు ఇచ్చేందుకని దాని ఫలితాలు కూడా ప్రజల అనుభవంలో ఉన్నాయని అన్నారు. కాంగ్రెస్ నాయకులకు నిర్వాసితుల మీద ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా మిగిలిపోయిన ప్యాకేజీలే కానీ ఇతర సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం కేవలం ప్రజా అవసరాల నిమిత్తమే భూసేకరణ చేపట్టిందని నిర్వాసితులకు కూడా అన్ని విధాలుగా ఆదుకునే ప్రయత్నం చేసిందని అన్నారు. తెలంగాణ ప్రజానీకం అంత ఏమిచ్చినా కూడా నిర్వాసితుల త్యాగానికి వెలకట్టలేమని అన్నారు. కాంగ్రెస్ నాయకులు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, అభివృద్ధి పనులపై దృష్టి పెట్టాలని లేని పక్షంలో ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చే వరకు బిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన రాజీలేని పోరాటం సాగిస్తూనే ఉంటుందని అన్నారు.

# సేవాదాస్ స్కూల్ లో ఘనంగా బతుకమ్మ సంబురాలు




నార్నూర్,అక్టోబర్ 01(విజన్ ఆంధ్రా):మండలంలోని తాడిహత్నూర్ గ్రామంలోని సేవాదాస్ స్కూల్ లో మంగళవారం బతుకమ్మ సంబురాలను ఉపాధ్యాయులు విద్యార్థినులు ఘనంగా నిర్వహించారు.రంగు రంగుల పూలతో బతుకమ్మను చేసి బతుకమ్మ పాటలపై విద్యార్థినులు నృత్యాలు చేశారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమైన పండగ అయిన బతుకమ్మ విశేషత గురించి విద్యార్థులకు వివరించారు.బతుకమ్మ పండగ పాటపై విద్యార్థినుల చేసిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జాదవ్ ఉమాజీ ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాలలో తాగునీటి సమస్య లేకుండా చూడాలి:

## ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

గద్వాల అక్టోబర్ 1(విజన్ ఆంధ్ర) : గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికీ ఎప్పుడు చర్యలు తీసుకోవాలని గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మిషన్ భగీరథ అధికారులకు సూచించారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఆయన మిషన్ భగీరథ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడారు. కొన్ని రోజుల నుండి గట్టు మండలంలోని పలు గ్రామాలలో ప్రజలకు తాగునీటి సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మిషన్ భగీరథ ద్వారా నీటి ప్రెజర్ ఎక్కువ కావడంతో సరైన నీటి సౌకర్యం అందగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ సమస్యలపై దృష్టి సాధించి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. మిగతా ప్రాంతాల్లో ఎప్పటికీ అప్పుడు పర్యవేక్షణ చేపట్టాలన్నారు. అనంతరం గద్వాల మిషన్ భగీరథ నూతన ఎస్ఈ గా బాధ్యతలు చేపట్టిన వెంకటరమణ ఎమ్మెల్యే ను శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి సత్కరించారు. మిషన్ భగీరథ అధికారులు సానుకూలంగా స్పందించి ఎమ్మెల్యే చెప్పిన మాట ప్రకారం రెండు మూడు రోజుల్లో మరమ్మత్తులను పూర్తి చేసి కొత్త మోటర్ ను ఏర్పాటు చేసి ప్రజలకు నీటి సౌకర్యం కల్పించి భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా చూస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, మిషన్ భగీరథ ఈఈలు పరమేశ్వర్, శ్రీధర్ రెడ్డి,డి రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలల్లో అందించేనాణ్యమైనవిద్యను సద్వినియోగం చేసుకోండి

## రాయగూడెం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి వెంకటేశ్వర్లు



నేలకొండపల్లి అక్టోబర్ 1(విజన్ ఆంధ్ర) ప్రతినిధి : ప్రభుత్వ పాఠశాలల్లో లభించే సదుపాయాలు, సౌకర్యాలను ఉపాధ్యాయులు అందించే నాణ్యమైన విద్యను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మండలంలోని రాయిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం ప్రభుత్వ పాఠశాలలో లభిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ రాయిగూడెం జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల ఉపాధ్యాయులు కోదాడ నుంచి రాయిగూడెం వరకు పాదయాత్ర చేపట్టారు.

ఈ సందర్భంగా ఉపాధ్యాయుల పాదయాత్రకు పాఠశాల విద్యార్థులు ఇతర ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో క్వాలిఫైడ్ ఉపాధ్యాయులచే విద్యార్థులకు కావలసిన నాణ్యమైన విద్యను అందించడంతోపాటు వారి ప్రతిభ సామర్థ్యాలను పరీక్షించేందుకు అనునిత్యం పర్యవేక్షణ ఉంటుందన్నారు. నేడు ప్రైవేట్ రంగంలో కార్పొరేట్ విద్య పేరుతో పేద విద్యార్థుల నుండి పాఠశాల ఫీజులు, పుస్తకాలు, యూనిఫామ్ పేరుతో దోపిడీ చేస్తున్నారన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో మనకు కావలసిన విద్యను డబ్బులతో కొనుక్కోవాల్సి వస్తుందని, ప్రభుత్వ పాఠశాలలో మాత్రం నాణ్యమైన విద్య ఏ ఖర్చు లేకుండా అన్ని సౌకర్యాలతో మీ ముందుకు వస్తుందన్నారు. ఈ తేడాను ప్రతి విద్యార్థి, తల్లిదండ్రులు గమనించి ప్రభుత్వ పాఠశాలల వసతి సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. పాదయాత్ర చేసిన వారిలో ఉపాధ్యాయులు బి.సత్యనారాయణ, జి రాజు, పి నాగేశ్వరరావు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎం పురుషోత్తమరావు, సుంతర మోని నాగార్జున, బి నాగేశ్వరరావు , టి నాగరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్యామలేటి స్ఫూర్తితో ప్రజాసమస్యలపై ఉద్యమించాలి

## సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కె.వి.రామిరెడ్డి పిలుపు



నేలకొండపల్లి అక్టోబర్1(విజన్ఆంధ్ర)ప్రతినిధి : సిపిఐ (ఎం) సీనియర్ నాయకుడుఅమరజీవి శ్యామలేటి పెద్ద నారాయణ స్ఫూర్తితో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పార్టీ కార్యకర్తలు ఉద్యమించాలని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కె.వి.రామిరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని మోటాపురం గ్రామంలో శ్యామలేటి పెద్ద నారాయణ 19వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన స్తూపం వద్ద చిత్రపటానిక పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి ఏలూరి రామారావు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ శ్యామలేటి పెదనారాయణం మోటాపురం గ్రామంతో పాటు పరిసర ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ఉద్యమించి వాటి పరిష్కారానికి అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. రైతులు, వ్యవసాయ కూలీలు, పేదలపై ఎనలేని ప్రేమ చూపించే వారన్నారు. నారాయణ పార్టీ పట్ల అత్యంత విశ్వాసం, అంకితభావంతో పనిచేస్తూ గ్రామంలో పార్టీని అగ్ర భాగాన నిలిపి అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. కార్మికులు, రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఆయన చేసిన సేవలు ఎనలేనివన్నారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరులను కన్న పోరుగడ్డ మూటపురం అన్నారు నాటి సాయుధ పోరాట వారసత్వాన్ని పునికి పుచ్చుకొని అనేకమంది వీరులు మోటాపురం గ్రామాన్ని ఎరుపెక్కించారన్నారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను విస్మరించి ఓట్ల రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మరోసారి మతం పేరుతో ప్రజల మధ్య ఘర్షణలను సృష్టిస్తుందన్నారు. జెమిన ఎన్నికల పేరుతో ఒకే దేశం, ఒకే పార్టీ, ఒకే మతం ఒకే ఎన్నిక అంటూ ప్రజలను మోసపూరిత మాటలతో తప్పుదారి పట్టించేందుకు కుట్ర చేస్తుందన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమవుతుందన్నారు. రైతులకు రుణమాఫీ చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలకు నష్టపోయిన రైతులకు తగిన పరిహారం అందించకపోవడంతో అవస్థలు పడుతున్నారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమించడమే నారాయణకు ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జోన్ బాధ్యులు పగిడికత్తుల నాగేశ్వరరావు, నాయకులు కట్టెకోల వెంకటేశ్వర్లు, బెల్లం లక్ష్మి, శాఖ సీనియర్ నాయకులు ఏలూరి రంగారావు ఇంటూరి అశోక్, ఏలూరి రామారావు, పెద్ద నారాయణ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో

# బతుకమ్మ సంబరాలు

- ఆడపడుచులు ఆడుకునే అందమైన గొప్ప తెలంగాణ పండుగ
- ప్రకృతిని, పువ్వులను పూజించే పండుగ
- ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కమల క్రిస్టియానా




గజ్వేల్, 01 అక్టోబర్ 2024 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నందు ప్రిన్సిపల్ కమల క్రిస్టియానా ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కమల క్రిస్టియానా మాట్లాడుతూ బతుకమ్మ పండుగ అనేది ప్రకృతిని పువ్వులను పూజించే పండుగ అని తొమ్మిది రోజులు ఎంతో భక్తిశ్రద్ధలతో పూజిస్తూ ఆడపడుచులు ఆడుకునే అందమైన గొప్ప తెలంగాణ పండుగ అని కొనియాడారు. కళాశాల సాంస్కృతిక శాఖ కన్వీనర్ డాక్టర్ సుజాత ఆధ్వర్యంలో విద్యార్థినిలు ఆటపాటలతో సంబరాలు అంబరాన్ని అంటేలా ఆనందంతో బతుకమ్మ సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీలత, ఆక్యువేసి కోఆర్డినేటర్ మహాలక్ష్మి, ఆంగ్ల ఉపన్యాసకులు శోభారాణి అర్చన, డాక్టర్ సరోజ, ఉమారాణి, డాక్టర్ సునీత, సుమలత, కవిత, భావన, సువర్ణ, జ్యోతి, శృతి, అధ్యాపకేతర సిబ్బంది, రమేష్, శ్యామ్, శ్రీధర్, తదితరులు, పాల్గొన్నారు.

# 5 కేజీలఎండుగంజాయిపట్టివేత

...మొదటి పేజీ తరువాయి...

తెలిపారు. మంగళవారం ముదిగొండ మండలంలోని ఇండస్ట్రియల్ ఏరియాలో నిర్వహించిన తనిఖీలలో 5.100 కేజీల ఎండుగంజాయి పట్టుబడినట్లు వారు తెలిపారు. పట్టుబడిన వ్యక్తి పాలకుర్తి గ్రామం, పెద్దపల్లి, ప్రాంతానికి చెందిన అడపా అరుణ కుమార్ గా గుర్తించామన్నారు. సదరు వ్యక్తి ఎండు గంజాయిని ఆంధ్రప్రదేశ్‌లోని చెట్టి నుండి హైదరాబాద్ కు తరలిస్తున్నట్లు తెలిసిందన్నారు. ఈ దాడులలో ఎక్సైజ్ అధికారులు కె.జగన్నాధరావు ఎస్ హెచ్ ఓ టి లత(పిఅండ్ ఈఎస్ఐ), సిబ్బంది శ్రీనివాస్ (పిఅండ్ హెచ్ సి), వెంకటేశ్వర్లు, లాలూ, రామారావు, హరీష్, బలరాం ఫాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ నీ మర్యాద పూర్వకంగా కలిసిన: జిల్లా గ్రంథాలయ నూతన చైర్మన్





గద్వాల అక్టోబర్ 1(విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ బి యం. సంతోష్, జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ. తోట. శ్రీనివాసరావు ని మంగళవారం నూతన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నియామకమైన నీలి శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. అనంతరం నూతన గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు కు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలీ ఆచారి,మాజీ సింగిల్ విండో చైర్మన్ సీసాలు వెంకట్ రెడ్డి, అల్వాల రాజశేఖరరెడ్డి, శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్,రామకృష్ణ,ఆనంద్ గౌడ్,కుర్వ శ్రీనివాసులు, ఆర్డీఎస్ మాజీ చైర్మన్ సీతారాం రెడ్డి,గోపాల్ వర్మ, పెదొడ్డి రామకృష్ణ,లక్ష్మణ్, రామచంద్ర,కొండపల్లి ఈశ్వర్, వీరన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

## జిల్లా బిజెపి అధ్యక్షుడు రామచంద్రారెడ్డి



అలంపూర్ అక్టోబర్ 1(విజన్ ఆంధ్ర) అయిజ: జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం చిన్న తాండ్రపాడు గ్రామంలో బిజెపి మండల అధ్యక్షులు గోపాలకృష్ణ ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు ఎస్ రామచంద్ర రెడ్డి పాల్గొన్నారు. జిల్లా బిజెపి అధ్యక్షుడు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఈరోజు గ్రామాలలో కూడా సభ్యత్వాలు తీసుకోవడం జరుగుతుంది అంటే దేశంలో బడుగు బలహీన వర్గాలకు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్న వ్యక్తి మన ప్రియతమ నేత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కాబట్టి ఈరోజు గ్రామాలలో కూడా మంచి ఆనందంగా ఉత్సాహంగా ప్రజలు సభ్యత్వాలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రాబోయే రోజులలో కూడా మంచి పాలన అందించడానికి సిద్ధంగా ఉన్న పార్టీ ఏది అంటే మన భారతీయ జనతా పార్టీ కావున ప్రతి ఒక్కరు భారతీయ జనతా పార్టీ కుటుంబంలో 8800002024 నంబర్ కి మిస్డ్ కాల్ ఇవ్వండి బిజెపి కుటుంబంలో చేరండి అని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో అయిజ పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, బూత్ అధ్యక్షులు నరసింహులు, సతీష్, వీరేష్, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# వంద పడకల ఆసుపత్రికి స్థలం కేటాయింపు

- వంద పడకల ఆసుపత్రికి స్థలం కేటాయింపు
- 5.10ఎకరాల భూమిని అప్పగించిన కూసుమంచి రెవెన్యూ అధికారులు
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ధన్యవాదాలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



కూసుమంచి, అక్టోబర్ 1 (విజన్ ఆంధ్ర): కూసుమంచి మండలం కేంద్రంలో మంజూరైన 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు వేగవంతం ముందుకు సాగుతున్నాయి. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు కూసుమంచి రెవెన్యూ అధికారులు భూ సర్వే చేసి స్థలాన్ని కేటాయించారు. అతి త్వరలో పనులు ప్రారంభం కానున్నాయి.. పూర్తి వివరాల్లోకి వెళ్తే పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం నూతన ప్రణాళికలకు శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ ఆస్పత్రులలో కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం మెరుగైన సౌకర్యాలను ఏర్పాటు చేస్తుంది. గ్రామీణ స్థాయిలో నిరుపేద ప్రజలకు అధునాతన వైద్య సౌకర్యాల అందించేందుకు, ప్రజలకు సరిపడే విధమైన పడకలను ఏర్పాటు చేయాలని ఆలోచనతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముందుకెళ్తున్నారు. అందులో భాగంగానే పాలేరు నియోజకవర్గం లోని మండల కేంద్రాల్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు ప్రతి ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా ఏర్పాటు చేయాలని ఆలోచనతో ఇటీవల నాలుగు మండలాలకు 100 పడకల ఆసుపత్రులను మంజూరు చేశారు. అందుకు కావాల్సిన జీవోను విడుదల చేశారు. కూసుమంచి మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తో పాటు 100 పడకల ఆసుపత్రి నిర్మాణం చేయాలని ఆలోచనతో ప్రత్యేకంగా నిధులను కేటాయించి ఉత్తర్వులు జారీ చేశారు. అత్యంత వేగంగా పనులు ప్రారంభించాలని లక్ష్యంతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి 100 పడకల ఆసుపత్రికి ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని రెవిన్యూ అధికారులకు ఆదేశించారు. దీంతో రంగంలో దిగిన కూసుమంచి తహసిల్దార్ సురేష్ కుమార్, ఆర్ ఐ రాము, సర్వేయర్ రాజశేఖర్, సిబ్బంది. ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి తెలియజేశారు. గట్టుసింగారం పంచాయతీ పరిధిలోని కస్తూర్బా గాంధీ స్కూలు సమీపంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని 5.10ఎకరాలను వంద పడకల ఆసుపత్రికి కేటాయించి సర్వే చేపట్టారు. ఈ మేరకు హద్దులు కేటాయించి, ఖమ్మం జిల్లా వైద్య శాఖ అధికారులకు ఆ ప్రభుత్వ స్థలాన్ని అప్పగించారు. ఈ మేరకు మంగళవారం డీసీహెచ్ఎస్ అధికారి డాక్టర్ రాజశేఖర్ కు రెవిన్యూ అధికారులు స్థలాన్ని సర్వే మ్యాప్ లోను వారికి అందజేశారు. దీంతో జిల్లా వైద్య శాఖ అధికారులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కూసుమంచి మండలంలో 100 పడకల ఆసుపత్రి అవసరం ఉంటుందని గుర్తించి తక్షణమే మంజూరు చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. పేదలకు సరైన వైద్యం అందక ఖమ్మంలోని ప్రైవేట్ ఆసుపత్రిలకు వెళ్తున్నారని, లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్నారని, అందుకే మండలానికి 100 పడకల ఆసుపత్రి అవసరం అని ప్రజలు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కోరగా అడిగింది వెంటనే ఆచరణలో చేసి చూపించిన గొప్ప నాయకుడు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అని నాయకులు కొనియాడారు.

# ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

## -తండాలో సందడిగా మారిన పాఠశాల



ఎల్లారెడ్డి, అక్టోబర్1(విజన్ ఆంధ్ర): సదాశివనగర్ మండలం వజ్జేపల్లి తండాలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు,ఉపాధ్యాయులు బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. విద్యార్థులు అందంగా బతుకమ్మలను పేర్చి మధ్యలో బొడ్డెమ్మను అలంకరించి పాటలు పాడుతూ,వాటికి లయబద్ధంగా నృత్యాలు చేశారు. ఈసందర్భంగా ఉపాధ్యాయునులు బతుకమ్మ విశిష్టతను తెలిపారు. బతుకమ్మల చుట్టూ పాటలు పాడుతూ నృత్యాలు చేసిన అనంతరం స్థానికంగా ఉన్న జలాశయాల్లో వాటిని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రవీణ్,అజయ్,అంగన్వాడీ టీచర్లు జ్యోతి,మంజుల,విద్యార్థులు పాల్గొన్నారు.



# మండల కేంద్రంలో బతుకమ్మ సంబురాలు

నార్నూర్,అక్టోబర్01(విజన్ ఆంధ్రా):మండల కేంద్రంలోని ప్రతి గ్రామంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏకలవ్య,మోడల్, కేజీబీవీ,ఆశ్రమ,జడ్పీఎస్ ఎస్, ప్రాథమిక పాఠశాలలో ఆయా కార్యాలయం పాఠశాలలో బతుకమ్మ సంబరాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని ఎంపీడీఓ జవహర్, ఎంపీవో స్వప్న శిల,ఏంఈఓ పవార్ అనిత, పంచాయతీ కార్యదర్శి మోతిరాం,ఆయా పాఠశాలలోని ప్రధాన ఉపాధ్యాయులు,ఉపాధ్యా బృందం,విద్యార్థినిలు పాల్గొని బతుకమ్మ సంబరాలు నిర్వహించడం జరిగిందన్నారు.

# టిఎంటియు జిల్లా అధ్యక్షులుగా సతీష్..



నెల్లికుదురు అక్టోబర్ 1( విజన్ ఆంధ్ర )తెలంగాణ మోడల్ స్కూల్స్ టీచర్స్ యూనియన్ (టిఎంటియు)జిల్లా శాఖ అధ్యక్షులుగా మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండల మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు తుమ్మ సతీష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్టేట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సక్రం రాథోడ్ ఆధ్వర్యంలో మంగళ వారం జిల్లా కమిటీ నియమించారు. ప్రధాన కార్యదర్శిగా నరసింహులు పేట స్కూల్ లూనావత్ శంకర్. మహిళా విభాగం జిల్లా అధ్యక్షులుగా అంజన్ సుల్తానా మహిళా సెక్రెటరీగా జయ రేఖ అసోసియేట్ ప్రెసిడెంట్ గా కిరణ్ రెడ్డి,కృష్ణ ప్రసాద్, జిల్లా సెక్రెటరీగా ఫిలిప్, గోపాల్ రావు, యాకూబ్ అలీ గోవిందరావు, బాబురావులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సతీష్ మాట్లాడుతూ.తమ ఎన్నికకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు చెప్పారు. మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయుల సమస్యల కోసం అందరి సహకారంతో కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు.

# బాల్కొండలో బతుకమ్మ

బాల్కొండ విజన్ ఆంధ్ర ( ఆర్.సీ) సెప్టెంబర్ 01: నిజామాబాద్ జిల్లా బాల్కొండ లో బతుకమ్మ ఉత్సవాలు మంగళ వారం ఘనంగా జరిగాయి మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ శ్రీ వెంకటేశ్వర మరియు మదర్ తెరిసా హై స్కూల్ కరస్పాండెంట్ రామ లక్ష్మి ఆధ్వర్యంలో భారీ బతుకమ్మను తయారుచేసి, విద్యార్థులకు బతుకమ్మ పండుగ యొక్క విశిష్టతను తెలియజేసి బతుకమ్మను ఎలా తయారు చేయాలో విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం బతుకమ్మ ను మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా భక్తి ప్రపత్తులతో ఊరేగింపు చేస్తు పట్టణంలోని పెద్ద చెరువులో బతుకమ్మ ను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీ సుబ్బారెడ్డి, మదర్ తెరిసా హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం వివరాలు పక్కాగా సేకరించాలి

ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు పరిష్కరించాలి

రెండు పడక గదులు పంపిణీ చేయాలి

కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి

వీడియో కాన్ఫరెన్స్లో రెవెన్యూ, హౌసింగ్,

సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హాజరైన కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా అక్టోబర్ 1 ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం వివరాలు పక్కాగా సేకరించాలని ఆయా జిల్లా కలెక్టర్లను రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు, ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు, రెండు పడక గదులు, కొనుగోలు కేంద్రాల ఏర్పాటు అంశాలపై ఆయా జిల్లాల కలెక్టర్లతో మంత్రి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంగళవారం నిర్వహించగా, జిల్లా నుంచి అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు, రెవెన్యూ లెనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్, లతో కలిసి లికలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్లి హాజరయ్యారు. ఈ నెల 3వ తేదీ నుంచి ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం పైలట్ ప్రాజెక్టు కింద రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలోని ఒక మున్సిపల్, గ్రామంలో కుటుంబాల వివరాలు ఇంటింటికీ తిరిగి సేకరించాలని, దీనికి నోడల్ ఆఫీసర్ ను నియమించాలని సూచించారు. సర్వే సందర్భంగా ఆయా కుటుంబాల్లో పుట్టిన, మరణించిన వారి వివరాలు తీసుకొని ఎంట్రీ చేయాలని ఆదేశించారు. ఈ నెల 8 వ తేదీ వరకు ఇది పూర్తి చేయాలని, 9 వ తేదీ స్క్రూటినీ ఉంటుందని, 10 వ తేదీన రిపోర్ట్ సబ్మిషన్ ఉంటుందని తెలిపారు. ఈ పైలట్ ప్రాజెక్టు ఆధారంగా రాష్ట్ర వ్యాప్తంగా మిగితా సర్వే పనులపై ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు.

అనంతరం ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు ఏ ఏ జిల్లాల్లో ఎన్ని ఉన్నాయి? ఎన్ని పూర్తి చేశారో అడిగి తెలుసుకున్నారు. ఆయా దరఖాస్తులు నిబంధనల ప్రకారం పరిష్కరించాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ని రెండు పడక గదులు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయో వివరాలు తెలుసుకున్నారు. ఇంకా ఏమైనా పనులు చేయాల్సి ఉంటే వెంటనే పూర్తి చేసి, త్వరలో పంపిణీ చేసేందుకు సిద్ధం చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. సన్న వడ్లకు రాష్ట్ర ప్రభుత్వం క్వింటాలుకు రూ. 500 అదనంగా అందజేయనుందని తెలిపారు. సన్న, దొడ్డు వడ్ల సేకరణకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. సన్న వడ్ల లో దొడ్డు వడ్లు కలవకుండా చూసుకోవాలని, వ్యవసాయ అధికారి పరిశీలించిన తర్వాత వాటిని పంపాలని పేర్కొన్నారు. రైతులకు ఏ ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి, సీఎస్ ఆదేశించారు.

ఈ సమావేశం లో తొర్రూరు, మహబూబాబాద్ ఆర్డీవోలు నరసింహారావు, అలివేలు , ఏడిఎస్ఎల్ఆర్ నరసింహ మూర్తి , జెడ్పిసిఓ నర్మద, డిపిఓ హరిప్రసాద్, మున్సిపల్ కమిషనర్లు శాంత కుమార్, వెంకటేశ్వర్లు, నరేష్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి కృష్ణవేణి, డీటీసీపీఓ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు





-డీజే పాటలతో అలరించిన విద్యార్థులు ఉపాధ్యాయులు

నిర్మల్ అక్టోబర్ 01(విజన్ ఆంధ్ర ప్రతినిధి) : నిర్మల్ జిల్లా తానూర్ మండలం భోసి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకున్నారు. బతుకమ్మల పాటలతో విద్యార్థినిలు, ఉపాధ్యాయులు,డీజే పాటలతో ఓలెత్తిస్తూ నృత్యాలు చేస్తూ అంబరానంటిన విధంగా బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. ఈ పండుగ విశేషాలు ఉపాధ్యాయులు తెలియజేస్తూ తెలంగాణలో ప్రత్యేకమైన పండుగ బతుకమ్మ పండుగ, తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలు గొప్పతనాన్ని తెలియజేశారు.

ఈ సందర్భంగా విద్యార్థులు అతి ఉత్సాహంగా రంగుల పూలతో బతుకమ్మను తయారు చేశి సంబరాలలో పాల్గొన్నారు. సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి, బతుకమ్మ పాటలు పాడుతూ కోలాటం ఆడుతూ నృత్యం చేశారు. అనంతరం గ్రామ చివరలో ఉన్న ఒక కాలువలో బతుకమ్మలను విసర్జన చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి ఉపాధ్యాయులు సంజయ్ రావు వందన, సుధాకర్,దూర్పత్, రెడ్డి,రామచందర్,గణేష్,శ్రీదేవి సంగీత, నీల,శ్రీధర్ (పిడి), శంకర్ లు మధ్యాహ్న భోజన వర్కర్లు విద్యార్థులు సంబరాలలో పాల్గొన్నారు.

# డిజిటల్ కార్డుల అమలుకు సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

▶ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.

నిర్మల్ అక్టోబర్ 01 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం సాయంత్రం హైదరాబాదు నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో చీఫ్ సెక్రటరీ శాంతి కుమారితో కలిసి రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాల కలెక్టర్లకు పైలెట్ ప్రాజెక్టుపై మంత్రి దిశా నిర్దేశం చేశారు. నూట పంతొమ్మిది నియోజకవర్గాల్లోని ఏదైనా ఒక ఊరు లేదా మునిసిపాలిటీలోని ఒక వార్డుని ఎంచుకొని రోజుకు 30 నుండి 40 ఇండ్ల చొప్పున ఈనెల మూడవ 3 నుండి 8 వ తేది వరకు సర్వే చేయాలని సూచించారు. సర్వే బృందాలలో నలుగురు ఆఫీసర్లు ఉండే విధంగా టీం ను నియమించాలని, అందులో ఎంపీడీవో లేదా తహసీల్దార్ స్థాయి అధికారి టీం లీడర్ గా ఉండాలని, వీరిపై ఆర్డీవో స్థాయి అధికారి సూపర్వైసింగ్ చేయాలని ఆదేశించారు. ఈ సర్వేలో భాగంగా ప్రతి ఇంటిలోని ప్రతి కుటుంబ సభ్యుని పూర్తి వివరాలు సేకరించాలని ఒక కుటుంబానికి 10 అంకెలతో కూడిన ఐడెంటిటీ నెంబర్ను, కుటుంబంలోని ఒక్కొక్క సభ్యునికి 11 అంకెలతో కూడిన ఐడెంటిటీ నెంబర్ను కేటాయిస్తారని అన్నారు. అధికారులు పూర్తి అప్రమత్తతతో ఏ విధమైన పొరపాట్లు జరగకుండా ఈ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ ప్రాజెక్టుకి నోడల్ ఆఫీసర్ గా అడిషనల్ కలెక్టర్ స్థాయి అధికారి వ్యవహరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల కలెక్టర్ల తో పాటు వివిధ జిల్లా అధికారులు కూడా పాల్గొన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, డిజిటల్ కార్డుల అమలు సర్వేను పగడ్బందీగా చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో అధికారుల బృందాలు ప్రతి ఇంటి వివరాలను సేకరించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, డిఆర్వో భుజంగరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఝరి ఆశ్రమ పాఠశాలలో పోషకుల సమావేశం



నార్నూర్,అక్టోబర్ 01(విజన్ ఆంధ్రా):మండలం లోని ఝరి ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో మంగళవారం పోషకుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాథోడ్ రవీందర్ మాట్లాడుతూ పరీక్షల ఫలితాలు నివేదికను వివరించి దసరా సెలవు సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల అనుసారముగా తేదీ అక్టోబర్ 02నుంచి అక్టోబర్ 14 వరకు దసరా సెలవు ప్రకటించడం జరిగింది కాబట్టి పాఠశాల పునఃప్రారంభం 15 తేదిన తమ పిల్లలకు పాఠశాలకు తీసుకురావాలని కోరారు. అనంతరం ఈ దసరా సెలవుల్లో పిల్లలకు అనవసర పనులు చెప్పకుండా పిల్లలకు చదువు విషయంలో శ్రద్ధ చూపాలని కోరారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాథోడ్ రవీందర్,వార్డన్ ఆత్రం రాంకిసన్,ఉపాధ్యాయ సిబ్బంది,విద్యార్థులు,తల్లితండ్రులు పాల్గొన్నారు.

# పదవుల కోసం తప్ప అభివృద్ధి పనులపై దృష్టి లేదు

- బిఆర్ఎస్, కాంగ్రెస్ లకు గజ్వేల్ అభివృద్ధి పై చిత్తశుద్ధి లేదు
- అభివృద్ధిపై దృష్టి పెట్టి ఆగిన పనులను వెంటనే పూర్తి చేయాలి
- బిజెపి గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్ యాదవ్



గజ్వేల్, 01 అక్టోబర్ 2024 (విజన్ ఆంధ్ర) : గజ్వేల్ పట్టణం చుట్టూ నిర్మించిన రింగురోడ్డు పరిశీలించిన బీజేపీ గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్ యాదవ్, బిజెపి గజ్వేల్ మండలం అధ్యక్షుడు పంజాల అశోక్ గౌడ్. ఈ సందర్భంగా దేవులపల్లి మనోహర్ యాదవ్, పంజాల అశోక్ గౌడ్ లు మాట్లాడుతూ రింగ్ రోడ్డు పరిస్థితి ఏనుగు ఎల్లి తోక చిక్కిన మాదిరిగా తయారైందన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల అవకాశం ఇచ్చిన గజ్వేల్ అభివృద్ధి పనులు అసంపూర్తిగా మిగిల్చింది అన్నారు. ఆనాడు స్థానిక బిఆర్ఎస్ నాయకులు బానిసత్వపు మనస్తత్వంతో కెసిఆర్ దగ్గరికి వెళ్లి మాట్లాడే ధైర్యం చేయలేదన్నారు. ఈనాడు కాంగ్రెస్ స్థానిక నాయకుల పరిస్థితి అలాగే ఉందన్నారు పదవుల పైరవీలు తప్ప ఆగిన అభివృద్ధి పనులపై దృష్టి లేదన్నారు. బిఆర్ఎస్ కాంగ్రెస్ లకు గజ్వేల్ అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదన్నారు. ఇప్పటి కైనా కాంగ్రెస్ ప్రభుత్వం గజ్వేల్ అభివృద్ధిపై దృష్టి పెట్టి పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# నేలకొండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా.బి.చందు నాయక్



నేలకొండపల్లి అక్టోబర్ 1( విజన్ ఆంధ్ర) ప్రతినిధి నేలకొండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఖమ్మం జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ బి చందు నాయక్ దర్శించి స్థానిక వైద్యాధికారి డాక్టర్ ఆర్ శ్రావణ్ కుమార్ని ప్రజలకు అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. రికార్డ్స్ మరియు వ్యాక్సిన్ నిలువచేయు ఐ ఎల్ ఆర్ ను పరిశీలించి జి. జోష్న ఫార్మసిస్ట్ కి తగు సూచనలుచేశారు. వైద్యాధికారి డాక్టర్ ఆర్ శ్రావణ్ కుమార్ అధ్యక్షతన ఆశ డే నిర్వహించగా ఈ సందర్భంగా డి ఐ ఓ డా.చందు నాయక్ ఆశా కార్యకర్తలు మరియు సిబ్బందికి పలుసూచనలు చేశారు . ప్రతి బుధవారం, శనివారం అన్ని సబ్ సెంటర్లలో మరియు గ్రామాలలో చిన్నపిల్లలకు మరియు గర్భిణీ స్త్రీలకు వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వాలి అని ఆదేశించారు.గ్రామంలో ప్రతి ఇంటిని సందర్శించి30సంవత్సరాలుపైబడినవారికి(ఎన్ సి డి ) అసంక్రమిక వ్యాధులను గుర్తించడం కోసం అన్ని పరీక్షలు చేసి( ఎన్ సి డి) పోర్టల్ లో అప్లోడ్ చేయాలని వారికి చెప్పారు.( హెచ్ ఎన్ టి ) బిపి.( డిఎం ) షుగర్ ఉన్నవారికి ప్రతినెల క్రమం తప్పకుండా పరీక్షలు చేసి మందులు ఇవ్వాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్. ఎన్ నాగమణి , వైద్యాధికారి డాక్టర్ఎం.డి.సన గారు సి హెచ్ ఓ శాంతి రాణి హెచ్ ఈ ఓ వీరన్న , సూపర్వైజర్స్ విజయకుమారి. ,ఏడుకొండలు సిస్టర్స్ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు..

## టీచర్స్ అంకితభావంతో పనిచేయాలి..

### స్పెషలాఫీసర్ మరియన్న

నెల్లికుదురు అక్టోబర్ 1( విజన్ ఆంధ్ర): విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడానికి అంకిత భావంతో పనిచేయాలని మండల స్పెషల్ ఆఫీసర్ మరియన్న ఉపాధ్యాయులకు సూచించారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ గురుకులంతోపాటు,బ్రాహ్మణ కొత్తపల్లి యుపిఎస్ పాఠశాలను ఆయన మంగళవారం విజిట్ చేశారు.ఈ సందర్భంగా ఆయన పరిసరాలను, ఆహారాన్ని,వసతులను పరిశీలించారు. అన్ని రకాల ఫలితాలలో విద్యార్థులను ముందంజలో ఉంచాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం



గద్వాల అక్టోబర్ 1 (విజన్ ఆంధ్ర) వృద్ధుల పట్ల గౌరవంగా ఉండాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి గంటా కవితా దేవి అన్నారు.మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ అందరంలో నిర్వహించిన అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి సినియర్ సివిల్ జడ్జి గంటా కవితా దేవి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,
వయోవృద్ధుల విజ్ఞానం వారి అనుభవము నేటి తరానికి మార్గదర్శకంగా ఉండాలని అన్నారు.ఎలాంటి ఒత్తిడికు లోనూ కాకుండా కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని, ఎదైన సమస్య ఉంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఎల్లవేళల తోడుగా ఉంటుందని అన్నారు. పిల్లలు వారి తల్లిదండ్రులకు మానసికంగా, ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేస్తే వారి పోషణ నిమిత్తం జిల్లాలోని ఆర్డీఒ లేదా జిల్లా సంక్షేమ శాఖ అధికారి, తహసీల్దార్ కార్యాలయంలో వారిపై దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. లేదా నేరుగా కోర్టుకు దరఖాస్తు చేసుకుంటే వారి పట్ల చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.
అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు మాట్లాడుతూ, అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా వారం రోజుల పాటు వయవృద్ధులతో అనేక రకాలైన కార్యక్రమాలు నిర్వహించడం జరిగినదని తెలిపారు. ఇందులో భాగంగా అందరూ కూడా చాలా ఉత్సాహంగా పాల్గొన్నారని,నేటి రోజుల్లో చిన్న కుటుంబాలు ఏర్పడడం వల్ల మానవతా విలువలు తగ్గిపోయాయని తెలిపారు. గతంలో ఉమ్మడి కుటుంబాల వలన మంచి చెడులు చెప్పేవారు ఉండేవారని,నేటి సమాజంలో చిన్న కుటుంబాలుగా విడిపోయినందున వారికి మంచి చెడు చెప్పే పెద్దవారు లేకపోయారన్నారు. పిల్లలందరికీ పెద్దలను గౌరవించడం మరియు మానవతా విలువలను పెంపొందించుకోవాలని అన్నారు.
అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీనారాయణ మాట్లాడుతూ,
నేటి యువత వృద్ధులు, తల్లిదండ్రుల పట్ల గౌరవంగా ఉండాలని వారిని చిన్నచూపు చూడకూడదని, వారిపట్ల నిర్లక్ష్య ధోరణి చూపరాదని వారిని ప్రేమ ఆప్యాయతతో చూసుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందని అన్నారు. వృద్ధుల అనుభవాలు వారి జ్ఞానం నవ సమాజానికి మార్గదర్శకంగా ఉంటుందని అన్నారు. భారతదేశంలో సంస్కృతీ సంప్రదాయాలకు ఎక్కువ విలువ ఇస్తారనీ, కొన్ని కారణాల వల్ల కుటుంబాలు దూరం అయిపోతున్నాయని, మానవతా విలువలు తగ్గిపోతున్నాయని, ఇలాంటి తరుణంలో పెద్దలని గౌరవించి ప్రేమను పంచాలని కోరారు.అనంతరం వివిధ రంగాలలో ప్రతిభ కనబర్చిన సీనియర్ సిటిజన్స్ కు మేమెంటోలు, శాలువలతో సన్మానం చేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రాంచందర్, ఇంచార్జి డీడబ్ల్యూవో సుజాత, ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ వినోద్, సీనియర్ సిటిజన్స్ ఫోరం సభ్యులు బాలకిషన్, అచ్చన్నగౌడ్, రామలింగయ్య, సాయిబాబా, సుధాకర్, రంగన్న తదితరులు పాల్గొన్నారు.

# రాజీనామా ఎవరు చేయాలో సీఎం చెప్పాలే:పుట్ట మధు...

## దేవుళ్లపై ఒట్టు పెట్టుకుని మోసం చేసిండ్లు,రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేస్తున్న రేవంత్ సర్కార్: మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్...



గోదావరిఖనిరూరల్,పెద్దపల్లి అక్టోబర్,1(విజన్ఆంధ్ర)రుణమాఫీ విషయంలో ఎవరు రాజీనామా చేయాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ప్రశ్నించారు.మంగళవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌కు రైతులందరికి రుణమాఫీ చేయాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్,మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్,దాసరి మనోహర్ రెడ్డితో కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడురు,ఖమ్మంలో జరిగిన కాంగ్రెస్ మీటింగ్‌లో పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి రైతులందరికి రుణమాఫీ చేస్తున్నం మాజీ మంత్రి హరీష్‌రావు ఇక రాజీనామా చేయి అంటూ మాట్లాడారని,ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయకుండానే గొప్పలు చెప్పుకుంటున్న సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలకు జవాబు చెప్పాలన్నారు.పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌కు రుణమాఫీపై వినతిపత్రం ఇస్తామని తెలిసి జిల్లాలోని అనేక మంది రైతులు తరలివచ్చారని,ఏక్కేటి రాజయ్య అనే రైతు వచ్చిన తన రూ.35వేల రుణం మాఫీ కాలేదని చెప్పన్నాడని,దీనికి ఏమని సమాధానం చెప్తారని ఆయన ప్రశ్నించారు.ఆనాడు దేవుళ్లపై ఒట్టు పెట్టుకుని రైతులందరికి రుణమాఫీ చేస్తామని చెప్పి ఇప్పటి వరకు అనేక మంది రైతులకు రుణమాఫీ చేయాలేదన్నారు.పదేళ్ల కేసీఆర్ పాలనలో ఏ వర్గానికి అన్యాయం జరుగకుండా పరిపాలన జరిగిందని,అలాంటి పాలనలో ప్రజలను మభ్యపెట్టి మోసం చేసి అధికారంలోకి వచ్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనన్నారు, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి పరిపాలన రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేస్తోందని,ఏ ఒక్కవర్గం సంతృప్తిగా లేదన్నారు.ఇందిరమ్మ రాజ్యం అంటే కేవలం కాంగ్రెస్ పార్టీ పెద్దలే సంతోషంగా ఉండటమేనా అని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ పార్టీలో కిందిస్థాయి నాయకులు,కార్యకర్తలు సైతం అసంతృప్తిగా ఉన్నారని,వారికి పథకాలు అందడం లేదన్నారు.ఇప్పటికైనా సీఎం రేవంత్‌రెడ్డి కళ్లు తెరిచి ప్రజలకష్టాలను గుర్తించాలని ఆయన హితవుపలికారు. ఈ కార్యక్రమంలో రఘువీర్ సింగ్,దాసరి ఉష,పార్టీ సీనియర్ నాయకులు,నాయకురాలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# దాడి చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేయాలి

## లేదంటే జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం చేపడతాం

## ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ మెంబర్ కాసపోవు ఇమ్మన్న



సదాశివపేట అక్టోబర్ 1: (విజన్ ఆంధ్ర ) మండలంలోని ఆరూర్ పంచాయతీ పరిధిలోని కోనాపూర్ గ్రామానికి చెందిన కన్నె సాయిలు అనే యువకుడు గత కొన్ని సంవత్సరాలుగా సామాజిక ఉద్యమాలకు ఆకర్షితులై సామాజిక ఉద్యమాలు పాల్పంచుకుంటూ తన సొంత గ్రామం కోనాపూర్ లో కాలుష్య కొరల్లో చిక్కుకున్నదని తెలుసుకొని అక్కడున్న కాలుష్యాన్ని పరిశ్రమలపై పోరాడుతూ గత రెండు రోజుల క్రితం చలో పిసిబి ఆఫీస్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఆ పరిశ్రమ యజమాన్యం ఒరిస్సా రాష్ట్రం సంబంధించిన వాళ్లతో కన్నె సాయిలుపై దాడి చేయించడం జరిగింది విషయం తెలుసుకున్న ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ మెంబర్ ఇమ్మన్న బాధితుని పరామర్శించి అండగా నిలబడ్డారు ఇదే ఇదెక్కడి న్యాయం ప్రశ్నిస్తే ప్రాణాలు తీస్తారా ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి సాయిల్ పై దాడి చేసిన పరిశ్రమ యజమాన్యంపై బాధితులపై చట్టపరమైన చర్య తీసుకుని సాయిలుకు న్యాయం చేయాలని లేదంటే జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు ఆయన వెంట బాబు జగ్జీవన్ రామ్ సమత సైనిక సంఘం నాయకులు వేణుగోపాల్ తదితరులు ఉన్నారు